విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 31 అక్టోబరు 2025 8 పేజీలు

ప్రకాశం బ్యారేజీకి భారీ వరద



- గంటగంటకు మారుతున్న ఇన్‌ఫ్లో
- 5.83లక్షల క్యూసెక్కులు నీరు చేరిక..
- 15.2అడుగులు పెరిగిన బ్యారేజీ నీటిమట్టం..
- 2వ ప్రమాద హెచ్చరిక జారీ...
- దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తం.. అధికారులు ఆదేశాలు

విశాలాంధ్ర-విజయవాడ: మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపిలేని కురిసిన వర్షాలతో ఎగువున ఉన్న నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టుల నుంచి ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు చేరుతోంది. దాదాపు 6.50లక్షల క్యూసెక్కుల నీరు ఎగువ నుంచి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గంటగంటకు లెక్కలు మారుతున్న నేపథ్యంలో 5,82,710లక్షల క్యూసెక్కుల నీరు గురువారం రాత్రికి చేరుకోవడంతో 15.2అడుగులు బ్యారేజీ నీటిమట్టం పెరిగింది. దీంతో వరద ఉధృతి తీవ్రం కావడంతో అధికారులు రెండవ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. డెల్టా ప్రాంతం వరదలో మునిగిపోకుండా పంట కాలువలన్నీ మూసివేసి ఎగువ నుండి పెద్దఎత్తున చేరుకుంటున్న వరద నీటిని గేట్లన్ని ఎత్తి ఎప్పటికప్పుడు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఇప్పటికే కృష్ణా నది ఏటిపాయ ప్రాంతాలు లంక గ్రామాల్లోకి వరద నీరు చేరుతోంది. కొన్ని ప్రాంతాలలో వరి, అరటి, మొక్కజొన్న, పసుపు, మిరప, బొప్పాయి వంటి ఉద్యాన పంటలు. వివిధ రహదారులు వరద ముంపునకు గురయ్యాయి. లోతట్టు మిగతా 2 లో

తుపాను బాధితులకు సాయం

మంత్రి నాదెండ్ల, కలెక్టర్ తమీమ్ అన్సారియా భరోసా

విశాలాంధ్ర-తెనాలి : తుఫాన్ బాధితులకు ప్రభుత్వ సాయం అందిస్తుందని కలెక్టర్ తమీమ్ అన్సారియా, మంత్రి నాదెండ్ల మనోహర్‌లు ప్రజలకు భరోసా ఇచ్చారు. గురువారం వారు తుఫాను బాధిత ప్రాంతాలను పరిశీలించారు. మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు అందిన వెంటనే తుఫానుపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం అయిందన్నారు. జిల్లా యంత్రాంగం సమిష్టిగా, సమర్ధవంతంగా పనిచేయడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పారు. తుఫాను అనంతర చర్యలు చేపట్టామని అన్నారు. అధికారులను అభినందించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు రేషన్ సరుకులు పంపిణీ చేశామని చెప్పారు. 4,553 కుటుంబాలకు చెందిన 9,451 మంది ప్రజలకు పునరావాసం కల్పించామన్నారు. విపత్తుల సమయంలో ప్రభుత్వం అందించే సూచనలు, సలహాలు పాటించి ప్రజలు సహకరించాలని సూచించారు. పెదరావూరు గ్రామంలో వారు పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి భరోసా ఇచ్చారు. తుఫాను ప్రభావంతో జరిగిన మిగతా 2 లో

రంగిశెట్టి రవికి సీపీఐ నాయకులు నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణంలోని కొత్తపేటకు చెందిన సీపీఐ మాజీ నాయకులు రంగిశెట్టి కోటేశ్వరరావు తనయుడు సుప్రీం కోర్ట్ న్యాయవాది రంగిశెట్టి రవి మంగళవారం ఢిల్లీలో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని మంగళగిరి కొత్తపేటలో గల వారి నివాసానికి గురువారం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భౌతికకాయానికి సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు జంగాల అజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి మిగతా 2 లో

ఆరోగ్యశ్రీ బిల్లులను వెంటనే చెల్లించాలి: సీపీఐ

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రైవేటు వైద్యశాలలలో వైద్యం పొందిన పేద ప్రజల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పల్నాడు జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు, ప్రజానాట్యమండలి కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ బిల్లులను చెల్లించనందున గత 14 రోజులుగా ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం ప్రజలకు వైద్య సేవలను నిలిపివేసిందని, రాష్ట్రంలో పేద ప్రజలు సరైన వైద్యం అందక వేలకు వేలు డబ్బులు కట్టి వైద్యం చేయించుకోలేక మిగతా 2 లో

ఆందోళన అవసరం లేదు

- మున్నేరు, కృష్ణా ప్రవాహాలపై నిరంతర అప్రమత్తత
- నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తెలంగాణ ప్రాంతంలో కురిసిన వర్షాలతో మున్నేరుకు వరద పోటెత్తుతోందని.. ఈ నేపథ్యంలో మున్నేరుతో పాటు కృష్ణానదిలోని వరద ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉంటున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు.. నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్యతో కలిసి కీసర వంతెన వద్ద మున్నేరు వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో మున్నేరు వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణా, మున్నేరు, కట్టలేరు, వైరా, పాలేరులోని మిగతా 2 లో

విశాలాంధ్ర
శుక్రవారం 31 అక్టోబరు। 2025

మొదటి పేజీ తరువాయి

ప్రకాశం బ్యారేజీకి భారీ వరద

నివాసితులను పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియ అధికారులు మొదలుపెట్టారు. దిగువ ప్రాంతాలపై ప్రభావం ముఖ్యంగా కృష్ణా నది లంక గ్రామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పదేపదే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రజలు నదిలోకి ప్రయాణాలు చేయడం, ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటివి పూర్తిగా నిషేధించారని వెల్లడించారు. నది కరకట్టల వద్ద కూడా ఆంక్షలు అమలులో ఉన్నాయని, ఉన్నతాధికారులు, పోలీసులు, ఇరిగేషన్ శాఖ సిబ్బంది పరిస్థితిని క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఎటువంటి ఆపద తలెత్తకుండా అత్యవసర సహాయక బృందాలు ఎన్‌డిఆర్‌ఎఫ్ సిద్ధంగా ఉంచారు. అధికార యంత్రాంగం ఇచ్చే హెచ్చరికలను ఎప్పటికప్పుడు అనుసరించడం ముఖ్యమన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు నుండి వరుసగా 4వ సారి ప్రకాశం బ్యారేజీకి వరద నీరు చేరుకోవడంతో దిగువ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలు దఫాలుగా వచ్చిన వరదలు, మొంథా తుఫాను ప్రభావంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, మరోసారి వస్తున్న వరదతో అన్ని రకాలుగా నష్టపోయే పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కష్టాలను ప్రభుత్వం గుర్తించి పూర్తిస్థాయిలో నష్టపరిహారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రంగిశెట్టి రవికి సీపీఐ నాయకులు నివాళి

కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి పత్తేవరపు వెంకట శివ ప్రసాద్, 17వ వార్డు శాఖ కార్యదర్శి గండికోట దుర్గారావు, నూతలపాటి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

తుపాను బాధితులకు సాయం

పంటన ష్టానికి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు. అనంతరం దివ్యాంగులకు నిత్యావసర సరుకులు అందించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. పలువురు దివ్యాంగులు తమ సమస్యలు వివరించగా మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలేనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనసింహ, మున్సిపల్ ఛైర్మన్ రామ అప్పలనాయుడు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె.తులసి, వ్యవసాయశాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత రెడ్డి సంఘం గుంటూరు జిల్లా మహిళ అధ్యక్షురాలుగా కాసు కృష్ణ చైతన్య రెడ్డి

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : అఖిలభారత రెడ్డి సంఘం గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కాసు కృష్ణ చైతన్య రెడ్డి గురువారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ తనను రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షురాలుగా నియమించిన సంఘ నాయకులు జగన్మోహన్ రెడ్డి, శకుంతల రెడ్డి, రామ భూపాల్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియచేశారు. అదేవిధంగా సంఘం బలోపేతానికి..రెడ్డి మహిళలకు, రెడ్డి జాతికి కృషి చేస్తానన్నారు. రెడ్డి అభివృద్ధికి, మహిళల రక్షణ, సంక్షేమం కోసం నా వంతు కృషి చేస్తానని ఆమె వెల్లడించారు.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం. 111/2023

బిట్వీన్:
కూనిశెట్టి శ్రీకాంత్. ...వాది
మరియు
మెస్సర్స్.హెల్లా హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు, రిప్.బై.ఇట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంగెపు సాయి శ్రీ కాంత్ వగైరాలు.
...ప్రతి వాదులు

టు,
1వ ప్రతివాది:మెస్సర్స్.హెల్లా హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు, రిప్.బై.ఇట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంగెపు సాయి శ్రీ కాంత్, తండ్రి. వెంకటేశ్వర రావు, ఆఫీసు:ఫ్లాటు నెం.102, సాయి ఎన్ క్లేవ్, 4/3 విద్యానగర్, గుంటూరు.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను ముట్టనందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు **ది.20-11-2025**నకు వాయిదావేసినారు. కావున వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:20-11-2025

మట్టుపల్లి వెంకట సుబ్బా రావు, వాది తరపు అడ్వకేట్, అరండల్ పేట 9వలైను, గుంటూరు,సెల్:9849512277

పోలీసుల సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలి: ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సమాజానికి పోలీస్ శాఖ అందిస్తున్న సేవల గురించి విద్యార్థులకు తెలియచెప్పడమే ఓపెన్ హౌస్ కార్యక్రమ ముఖ్యఉద్దేశమని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. విద్యార్థులకు సమాజ సేవ పట్ల ఆసక్తిని కల్పించడం, పోలీస్ శాఖ పట్ల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. గుంటూరు జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో జిల్లా అదనపు ఎస్పీ(ఏఆర్) ఎ.హనుమంతు ఆధ్వర్యంలో జిల్లా ఏఆర్ డీఎస్పీ వై.ఏడు కొండల రెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ (పోలీస్ వారు వినియోగించే ఆయుధాల ప్రదర్శన) కార్యక్రమానికి గురువారం జిల్లా ఎస్పీ హాజరయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ దైనందిన విధినిర్వహణలో పోలీసులు ఉపయోగించే వివిధ ఆయుధాలు, పరికరాల గురించి పాఠశాలల విద్యార్థులకు స్వయంగా వివరించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ కల్యాణ మండపంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన పోలీసులు తమ నిత్యజీవితంలో ఎదుర్కొనే సవాళ్లను, వారు ఉపయోగించే ఆయుధాలను విద్యార్థులు నేరుగా చూడగలిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలకు రక్షణ కల్పించే విషయంలో పోలీసులు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారని, పోలీసుల సేవలను భావి తరాలు స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో భాగస్వాములు అయ్యే విధంగా చైతన్యపరచటానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఆయుధాల వివరాలు, వాటి వినియోగ విధానాలు ఎలాంటి సందర్భంలో ఎలాంటి ఆయుధం వాడవలసి ఉంటుంది? ఆ ఆయుధం ఎలా పనిచేస్తుందో ఎస్పీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి, లాలాపేట సీఐ వెంకట ప్రసాద్, ఆర్‌ఐలు శివరామకృష్ణ, సురేష్, శ్రీహరి రెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన అవసరం లేదు

(మొదటి పేజీ తరుఆయి) ప్రవాహాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టామని.. మున్నేరుకు అటూఇటూ ఉన్న 40 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామని తెలిపారు. ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బందిలేకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నామని.. గ్రామ సచివాల యాలు, పాఠశాలలను సిద్ధంగా ఉంచామని, ఏ ఇబ్బంది తలెత్తినా వెనువెం టనే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామన్నారు. జాతీయ రహదారులు (ఎన్‌హెచ్), ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్.. ఇలా వివిధ శాఖల అధికారుల బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయ రహదారులకు సంబంధించి ప్రణాళికలు ఉన్నట్లు వివరించారు.

రైతులకు ప్రభుత్వం పూర్తి భరోసా..

రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. నష్టాల తుది అంచనాల నివేదికలకు అనుగుణంగా నష్టపోయిన ప్రతిరైతుకూ పరిహారం అందించి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అన్నదాతల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గౌరవ ముఖ్య మంత్రి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని, సూచనలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీకి కూడా వరద నీరు పోటెత్తుందోని.. ఈ నేపథ్యంలో బ్యారేజీకి ఎగువున, దిగువున ప్రాంతాల ప్రజలకు ఇప్పటికే హెచ్చరికలు జారీచేశామన్నారు.

ఆరోగ్యశ్రీ బిల్లులను వెంటనే చెల్లించాలి

అల్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా అనుసంధానమైన హాస్పిటల్స్‌కు రూ.3 వేల కోట్లకు పైగా డబ్బు చెల్లించవలసిన ప్రభుత్వం కొంతమేరకైనా చెల్లించి వైద్య సేవలు వెంటనే కొనసాగేలా ప్రయత్నాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనారోగ్యంతో హాస్పిటల్స్‌కు వెళ్లిన వాళ్లకు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందించలేమని హాస్పిటల్ యాజమాన్యం రోగులకు తెలియజేస్తున్నందున సామాన్య ప్రజలు సరైన వైద్యం చేయించుకొనలేక తీవ్ర ఇబ్బందులకు లోనై ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉన్నాయని, గుండె జబ్బులు, నరాల జబ్బులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు అల్లాడిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు బకాయిలు చెల్లించి ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు వైద్య సేవలు తక్షణమే పునరుద్ధరించుటకు తగు చర్యలు చేపట్టవలసిందిగా ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు.

తుఫాన్ బాధితులకు జీవీ చేయూత

విశాలాంధ్ర - వినుకొండ : మొంథా తుఫాన్ కారణంగా సంభవించిన వరదల్లో తీవ్రంగా నష్టపోయిన విను కొండ మండలం నాగిరెడ్డి పల్లి పంచాయతీలోని అరుంధతీ కాలనీ మరియు రజక కాలనీలలోని 200కు పైగా కుటుంబాలకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అండగా నిలిచారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితులకు సహాయ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబానికి రెండు దుప్పట్లు,రెండు చీరలు,వారిలో కొంతమందికి బియ్యం బస్తా నిత్యావసర సరుకులు అందిం చారు. అంతేకాకుండా, బాధితులకు ఆర్థిక తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో, ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తికి చొప్పున రూ.వెయ్యి నగదును కూడా పంపిణీ చేశారు. వరద బాధితులకు తక్షణ ఉపశమనం కలిగించేందుకు జీవీ చేసిన ఈ విశాల హృదయంతో కూడిన సహాయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారాన్ని అందించాలి : సీపీఐ

విశాలాంధ్ర-మాచర్ల: మొంథా తుఫాన్ తాకిడి రైతులకు తీరని నష్టాన్ని చేకూర్చిందని, పంట నష్టంపై ప్రభుత్వం సర్వే నిర్వహించి వెంటనే రైతులను ఆదుకోవాలని సిపిఐ టౌన్ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణ పరిధిలోని కొత్తపల్లి జంక్షన్ ప్రాంతంలో నీటమడిగిన పొలాలను పరిశీలించారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో బాబురావు విలేకరులతో మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ప్రత్తి, మిర్చి, వరి పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. అసలే గిట్టుబాటు ధరలు లేక నానా ఇబ్బందులు పడుతున్న సమయంలో రైతులకు మొంథా తుఫాను మరింత నష్టాన్ని కలిగించిందన్నారు. విషయంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నష్టపరిహారాన్ని అందజేయాలన్నారు. సమావేశంలో కొనపర్తి బ్రహ్మాచారి, కందుకూరి కిరణ్, కుందుర్తి వీర బ్రహ్మాచారి, లక్ష్మణ్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

అధికారికంగా సీపీ బ్రౌన్ జయంతి

ప్రభుత్వ నిర్ణయంపై 'అరసం' హర్షం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : బ్రిటీషు ప్రభు త్వ కాలంలో ఆంధ్ర ప్రాంతంలో ఉన్నతాధికారిగా పనిచేసిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తెలుగుభాషా, సాహిత్యానికి చేసిన చిరస్మరణీయ సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం బ్రౌన్ జయంతి నవంబరు 10న అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం పట్ల ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌కు అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్ర సాద్ అభినందనలు తెలిపారు. మహాకవి, సామా జిక విప్లవకారుడు వేమన సాహిత్యాన్ని, తాటాకు గ్రంథాల్లో పొట్లిపోతున్న ఇతర గొప్ప తెలుగు కావ్యాలను సొంత ఖర్చుతో సేకరించి, పండితులను పురమాయించి, పరిష్కరింపజేసి, ప్రచురించిన మహానుభావుడు బ్రౌన్ అని వారు గుర్తుచేశారు.

రాష్ట్ర గ్రంథాలయాన్ని ధరణికోటలో స్థాపించాలి: ప్రపంచస్థాయిలో రాష్ట్ర గ్రంథాలయాన్ని స్థాపించా లని ఇటీవల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కూడా అరసం నేతలు అభినందించారు. అయితే రాజధాని అమరావతిలో కాకుండా ధాన్యకటకంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన నేటి ధరణికోట(అమరావతి)లో స్థాపించాలని ప్రభుత్వానికి సూచించారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దంలోనే ధరణికోటలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన విశ్వవిద్యాలయం ఉండేదని, అనంతర కాలంలో ఆచార్య నాగార్జునుడు కూడా ఇక్కడ బోధనలు చేశారని చరిత్ర చెపుతోందన్నారు. నాటి చారిత్రక శిల్ప సంస్కృతులను వివరించే పురావస్తు, శిల్ప ప్రదర్శనశాల(మ్యూజియం)లు ఇక్కడే ఉన్నాయని తెలిపారు. కనుక ధరణికోట(అమరావతి)లో కృష్ణానదికి అభిముఖంగా ప్రశాంత వాతావరణంలో ఈ నూతన గ్రంథాలయాన్ని నిర్మించటం వలన పరిశోధకులు, అధ్యయనపరులు, విద్యార్థులకు అనువుగా ఉంటుందని అరసం నేతలు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఏఐఎస్ఎఫ్ బస్సుయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తెనాలి : రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు గండు శివ తెలిపారు. గాంధీనగర్ సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును కాపాడతామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత సమస్యలపై స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6,400 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెనాలి నియోజకవర్గంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కోరారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. జీవో నెం 77ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెనాలి నియోజకవర్గంలో జరిగే ఈ బస్సు యాత్రలో విద్యార్థులు, మేధావులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చెరుకుమల్లి సింగారావు, బొల్లిముంత కృష్ణ, మనీ, రవి పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని, వారికి నష్టపరిహారం అందించాలని కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం ప్రభుత్వాన్ని కోరారు. గురువారం తాడేపల్లి మండలంలోని ప్రాతూరు, కుంచనపల్లి, గుండిమెడ, చిర్రావూరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంట నష్టపోయిన ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా షేక్ సలీం మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో వరి, అరటి, మిరప, కూరగాయలు మినుము, పంటలు విపరీతంగా దెబ్బతిన్నాయని అన్నారు. తక్షణమే ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షేక్ మున్ని, జిల్లా కాపు సాధికారక చైర్మన్ రేమిటి శెట్టి హనుమంతరావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్, మండల అధ్యక్షులు పటాన్ సుభాని, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బుల్లా సమర్పణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేత బాపయ్య వర్ధంతి

విశాలాంధ్ర-మంగళగిరి : పెదవడ్లపూడి చైతన్యనగర్ రేవేంద్రపాడు వంతెన వద్ద శ్రీ జ్ఞాన సాయి బాబా మందిరంలో సీపీఐ సీనియర్ నాయకుడు భావన బాపయ్య 19వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె నన్నపనేని బాలరత్నం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. బాపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాపయ్య పార్టీ, ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల బసవపున్నయ్య, భావన లక్ష్మీనారాయణ, దుగ్గిరాల మండల కార్యదర్శి సయ్యద్ కరిముల్లా, మిరియంపల్లి సాంబశివరావు, జవ్వాది సాంబశివరావు, సైకం శివయ్య తదితరులు పాల్గొన్నారు.

రాకపోకలకు అంతరాయం

విశాలాంధ్ర-తాడికొండ : తుఫాను ప్రభావంతో తాడికొండ-కంతేరు గ్రామాల మధ్య ఎర్ర వాగు పొంగి పొర్లటంతో ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గురువారం సైతం మూడు అడుగుల మేర నీరు ప్రవహించింది. పోలీస్ రెవెన్యూ పంచాయతీ అధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. రహదారి సైతం కోతకు గురైంది. మంగళగిరి, విజయవాడ వెళ్లవలసిన ప్రయాణికులు రాజధాని అమరావతి గుంటూరు మీదుగా తిరిగి వెళుతున్నారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో వరద బాధితులకు రెవెన్యూ అధికారులు నిత్యవసరాలను పంపిణీ చేశారు.

తమలపాకు రైతులను ఆదుకుంటాం: కిరణ్ చంద్

విశాలాంధ్ర-మంగళగిరి : నష్టపోయిన తమలపాకు రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా మంత్రి నారా లోకేష్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ హామీ ఇచ్చారు. మొంథా తుఫాన్ బీభత్సంతో పెదవడ్లపూడి గ్రామం నుంచి నూతక్కి వెళ్లే మార్గమధ్యంలోని తమలపాకు 6.30 ఎకరాలు తీవ్రంగా దెబ్బతింది. సుమారు 50 కుటుంబాలు తమలపాకు సాగు ద్వారా జీవనం సాగిస్తున్నాయి. గాలివానలు, భారీ వర్షాల కారణంగా పంట పూర్తిగా నష్టపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు గత 20 సంవత్సరాలుగా తమలపాకు సాగు చేస్తున్నప్పటికీ ఇంత భారీ నష్టం ఎప్పుడూ చూడలేదని తెలిపారు. ఈ పరిస్థితిని గమనించిన జవ్వాది కిరణ్ చంద్ గురువారం నష్టపోయిన పొలాలను సందర్శించి రైతులను పరామర్శించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాదల రమేష్ బాబు, జనసేన నాయకులు చింతల ఏడుకొండలు, రైతులు ఉన్నారు.

ఎస్ఐఆర్ ప్రకటన అభ్యంతరకరం: శివరామిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాలలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు. ఎన్నికల ప్రక్రియకు రెండు నెలల ముందు హడావిడిగా బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయని, అత్యున్నత న్యాయస్థానం విచారిస్తున్న ప్రస్తుత తరుణంలో 51 కోట్ల మందికి పైగా ఓటర్ల భవితవ్యాన్ని నిగ్గు తేల్చే ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేపట్టాలనుకోవడం ప్రజాస్వామ్యం పట్ల ధిక్కార ధోరణేనని విమర్శించారు. ఓటర్ల జాబితా ఆధునీకరణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా.. జవాబుదారీతనంగా.. రాజకీయ పక్షపాత రహితంగా.. అనుమానాలకు తావివ్వని విధంగా ఉండాలని, అయితే బీహార్ ఎస్ఐఆర్ ప్రక్రియ కేంద్ర ఎన్నికల కమిషన్ తీరుపై అనేక అనుమానాలను లేవనెత్తిందన్నారు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీని మార్పు చేసి అందులో నుండి సీజేఐని తొలగించి ఒక కేంద్ర మంత్రిని చేర్చడంతోనే ఎన్నికల కమిషన్ పై దేశ ప్రజలకు నమ్మకం పోయిందని, ఏది ఏమైనా ఎస్ఐఆర్ పై వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాల అభ్యంతరాలను, ప్రధాన ప్రతిపక్ష పార్టీ నిరసనలను పట్టించుకోకుండా ఎన్నికల కమిషన్ ముందుకు సాగటం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు వంటిదని శివరామిరెడ్డి విమర్శించారు.

జీఎంసీ స్ఫూర్తిదాయక కృషి : మేయర్, కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తుఫాన్ సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాన్ ప్రభావాన్ని తగ్గించేందుకు అధికారులు ముందుగానే సమన్వయంతో పని చేయడం వల్ల, నగరంలో ప్రధానమైన ఇబ్బందులు తలెత్తకుండా పరిస్థితిని అదుపులో ఉంచగలిగామని చెప్పారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది నిరంతర పర్యవేక్షణతో పాటు, తక్షణ స్పందనతో పనిచేయడం ద్వారా వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలు, చెట్లు కూలిన ప్రదేశాలు వంటి సమస్యలను వేగంగా పరిష్కరించామన్నారు. అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేసిందని ఆయన తెలిపారు. గత నాలుగైదు రోజులుగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, కార్యదర్శులు, కార్మికులు ఒకటే టీమ్‌గా రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకత్వంలో సమన్వయం చేసుకుంటూ కలిసి పనిచేయడం వల్ల తుఫాన్ ప్రభావాన్ని తగ్గించగలిగాం. ఈ కష్ట సమయంలో ప్రజల కోసం రాత్రింబవళ్లు పనిచేసిన అధికారులు, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు నగరపాలక సంస్థ నుంచి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ఆర్క హాస్పిటల్‌లో 'బ్రెస్ట్ క్యాన్సర్'పై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అక్టోబర్ నెలలో ప్రపంచ వ్యాప్తంగా బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన నెలగా జరుపుకుంటారు. గురువారం మంగళగిరి రోడ్డులో ఉన్న ఆర్క హాస్పిటల్ నందు 'బ్రెస్ట్ క్యాన్సర్'పై అవగాహన నిర్వహించారు. పేషెంట్లు, సిబ్బందికి బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. లక్షణాలు, నివారణ పద్ధతులు, ఆరోగ్యకర జీవనశైలి ప్రాము ఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాజు నాయుడు, డాక్టర్ హిమని మంచాల, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ హేమంత్ మాకినేని మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చన్నారు. ప్రతి మహిళ సంవత్సరానికి ఒక్కసారి మామోగ్రఫీ లేదా స్వీయ పరీక్ష చేయించుకోవడం చాలా ముఖ్యమని వారు పేర్కొన్నారు. 'ఎర్లీ డిటెక్షన్ సేవ్స్ లివ్స్' అనే సందేశంతో ఆర్క హాస్పిటల్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.

గుంటూరు ఛానల్‌లో గుర్రపు డెక్క తొలగింపు

విశాలాంధ్ర-పెదకాకాని : గుంటూరు ఛానల్‌లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను గురు వారం తొలగించారు. వరుస వర్షాల కారణంగా పై ప్రాంతాల నుంచి భారీగా వచ్చిన వరద నీరు ఛానల్‌లో నిలిచిపోయిన నేప థ్యంలో ఈ చర్య చేపట్టారు. సమస్యను గుర్తించిన గుంటూరు ఛానల్ నీటి సంఘం అధ్యక్షులు బూసి బాబు ఆధ్వర్యంలో అధికారుల సహకారంతో పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఛానల్ నీటి ప్రవాహం సజావుగా కొనసాగేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.

వ్యభిచార, సింగల్ నంబర్ లాటరీ ముఠా గుట్టురట్టు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : టాస్క్ ఫోర్స్ బృందం దాడుల్లో ఆర్గనైజింగ్ వ్యభిచార ముఠా, సింగల్ నంబర్ లాటరీ ముఠా గుట్టురట్టు అయింది. గుంటూరు జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతరం దాడులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం టాస్క్ ఫోర్స్ బృందానికి రాబడిన సమాచారం మేరకు కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటూరువారితోట 8వ లైన్‌లో గెస్ట్ రూమ్స్ నిర్వహిస్తున్న ఒక హోటల్లో ఆర్గనైజింగ్ వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు ఆకస్మిక దాడి నిర్వహించి ఇద్దరు ఆడవారు, నలుగురు మగవారు, మొత్తం ఆరుగురు, 4 సెల్ ఫోన్లను సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం కొత్తపేట పోలీస్ స్టేషన్ ఎస్సై సుబ్బారావుకు అప్పగించడం జరిగింది. అదేవిధంగా పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నందివెలుగు రోడ్డు మసీదు వద్ద సింగిల్ నంబర్ లాటరీ నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి వనిమిరెడ్డి నంది మోహన్ రెడ్డి అనే అతన్ని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి రూ.1,940లు సీజ్ చేసి తగు చర్యల నిమిత్తం పాత గుంటూరు పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.

వీవీఐటీయూలో 'ఐక్యా 2కే25'



విశాలాంధ్ర-పెదకాకాని : వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీలో ఐఈటీఈ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో 'ఐక్యా 2కే25' సాంకేతిక సదస్సు గురువారం ఘనంగా ప్రారంభమైనట్లు విశ్వవిద్యాలయం ప్రొ చాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. ఈ సదస్సు ప్రారంభ కార్యక్రమానికి సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ సీహెచ్ దినేష్ రెడ్డి ఐఆర్ఎస్ఈఈ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సదస్సులో 30 కళాశాలకు చెందిన 1400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సులో కోడ్ వర్స్, స్పెల్ బిడ్, ఐక్యా ఇన్నోవేషన్ హాక్ థాన్, హాగ్వార్ట్స్ హంట్ వంటి 15 సాంకేతిక అంశాలలో పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దినేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్‌పై దృష్టి సారించాలని తెలిపారు. గేట్ పరీక్ష, యూపీఎస్సీ పరీక్షలను లక్ష్యంగా చేసుకుని నియామకాలు పొందాలని సూచించారు. అనుకున్న లక్ష్యాలు సాధించేవరకూ నిరంతరం శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.భానుమూర్తి, ఐఈటీఈ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

రైతాంగాన్ని కోలుకోలేని దెబ్బతీసిన తుపాను : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-నాదెండ్ల: మొంథా పెను విపత్తుతో రాష్ట్ర రైతాంగం కోలుకోలేని విధంగా నష్టపోయిందని, సమస్యను గుర్తించి, మానవవతా దృక్పథంలో కేంద్రప్రభుత్వం తక్షణం ఆదుకుంటేనే రాష్ట్రంలో సాగు బాగుపడుతుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం ఆయన నియోజకవర్గంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి, అన్నదాతలతో మాట్లాడి వారి బాధలు తెలుసుకున్నారు. చిలకలూరిపేట మండలం కోమటినేనివారిపాలెం, నాదెండ్ల మండలం ఎండుగుంపాలెం, ఇర్లపాడు గ్రామాల్లో వరద పాలైన పైర్లను పరిశీలించారు. అనంతరం అమీన్ సాహెబ్ పాలెంలో తుపాను బాధితులకు ఒక్కొక్కరికి రూ.3వేల విలువైన బియ్యం, నిత్యావసరాలు అందించి మీడియాతో మాట్లాడారు. వందల ఎకరాల్లో పంటలు నీట మునిగాయని, అవి బతుకుతాయనే నమ్మకం రైతులకు లేదన్నారు. రాష్ట్రంలో దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజ్‌లు.. బ్రిడ్జిలు, ఇతర సామాజిక భవనాల నిర్మాణానికి కూడా కేంద్రం సరిపడా నిధులు అందిస్తేనే జరిగిన నష్టం నుంచి ప్రజలు త్వరగా కోలుకుంటారని ప్రత్తిపాటి తెలిపారు. మొంథా ప్రభావం రైతులకు కన్నీళ్లు మిగిల్చిందని, ఆరుగాలం శ్రమించిన అన్నదాతను ఈ విధంగా దెబ్బతీయడం బాధాకరమని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని విధంగా 22 సెం.మీ వర్షపాతం నమోదైందని, వరద ప్రవాహం పొలాలు, జనావాసాల్ని ముంచేసిందన్నారు. జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

బాధితులకు సహాయం చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-వినుకొండ: మొంథా తుఫాన్ వల్ల పూర్తిగా ఇల్లు మునిగిపోయి ఆర్థికంగా నష్టపోయి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న విఠంరాజు పల్లి పంచాయతీ వయ్యకంటి శివప్రసాద్ ఎస్టీ కాలనీ వాసులను ప్రభుత్వం ఆదుకొని, ఆర్థిక సహాయం చేయాలని గురువారం సీపీఐ వినుకొండ నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ సురేష్ నాయక్‌కు కాలనీవాసులతో వినతిపత్రం ఇచ్చారు. సీపీఐ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, వినుకొండ మండల పార్టీ కార్యదర్శి కొప్పురప్పు మల్లికార్జున, వయ్యకంటి శివప్రసాద్ కాలనీ వాసులు సిహెచ్. నాగరాజు, అంకమ్మరావు, చిన్నారి, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: పాఠశాలల్లో తక్షణం కావలసినవి ప్రభుత్వం వరకు పోకుండా స్వచ్ఛంద సంస్థలు స్పందించి సమకూర్చుతాయని రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ కూడా ఆ సంప్రదాయం కొనసాగిస్తూ అవసరాల ప్రాతిపదికన సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని క్లబ్ అధ్యక్షులు ఏరువ వెంకట నారాయణ అన్నారు. స్థానిక ఎన్‌ఎస్పీ కాలనీ, జెడ్పీ హైస్కూల్‌లో క్లబ్ సభ్యుల సౌజన్యంతో ఇటీవల కాలంలో జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలలో రాణించి మెడల్స్ సాధించిన శావల్యాపురం మండలానికి చెందిన 5 గురు క్రీడాకారిణులకు ఒక్కొక్కరికి రూ.5వేల విలువ కలిగిన బాల్ బాడ్మింటన్ కిట్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ బాజీ, కోశాధికారి పొత్తూరి నవీన్, క్లబ్ జిల్లా ముఖ్యులు ఆలా శ్రీనివాసరావు, చిరుమామిళ్ల కోటేశ్వరరావు, క్లబ్ డైరెక్టర్లు గుమ్మా శ్రీకాంత్ రెడ్డి, షేక్ మస్తాన్, గుత్తా గురునాధం, కూచి రామాంజనేయులు, క్లబ్ సభ్యులు నాగేంద్రుడు మాష్టారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరప్పయ, పద్మజ, క్రీడా శిక్షకుని ఇస్తున్న రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

తుపానుపై వైసీపీ బురద రాజకీయాలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: విపత్తును, విపత్కర పరిస్థితులను సైతం రాజకీయం చేయడం ఒక్క వైసీపీకే దక్కుతుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ మొంథా తుఫానును ఎదుర్కొవడంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించబట్టే ప్రాణనష్టం తగ్గిందని, పలు ప్రాంతాల్లో వరదలు రాకుండా కాపాడగలిగారని ప్రజలు సైతం ప్రశంసిస్తూంటే ఇది సహించలేని వైసీపీ కుట్రలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆస్తినష్టం, ప్రాణనష్టం జరగకూడదు' అని కూటమి ప్రభుత్వ నిర్దిష్టమైన ఆదేశాలకు అనుగుణంగానే సచివాలయం నుంచి క్షేత్రస్థాయి వరకు యంత్రాంగం మెరుపువేగంతో కదిలారని, ప్రజల నుంచి ఏ ఫిర్యాదు అందినా స్పందించారని తెలిపారు. తుఫాను గురించి కుటమి పట్టించుకోనే లేదని, జనం ఇబ్బందులు వారికి పట్టలేదని సోషల్ మీడియా వేదికగా వైసీపీ బురద జల్లే ప్రయత్నాలు చేస్తోందని బాలాజి చెప్పారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచి కళ్ల ముందు కనిపిస్తుంటే వైసీపీ జనం కళ్లకు గంతలు కట్టడమే లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు.

రైతులకు అండగా నిలుస్తాం: జీవీ

విశాలాంధ్ర-ఈపూరు: మండలంలోని కొచ్చెర్ల గ్రామంలో వరి పొలాలను వినుకొండ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు పరిశీలించారు. తుపాను ప్రభావంతో నేలకొరిగిన పంటలను, దెబ్బతిన్న రోడ్లను పరిశీలిస్తూ రైతులకు పూర్తి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రక్రియలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు. మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,825 గ్రామాల్లో 87 వేల హెక్టార్ల పంటలు నష్టపోయాయని జీవీ వెల్లడించారు. పల్నాడు జిల్లాలోనే 50 వేలకుపైగా ఎకరాల్లో పంటల నష్టం జరిగిందని పేర్కొన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. జీవీ ఆంజనేయులు పర్యటనలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు శ్రీనివాసరావు, నరేష్ కూడా పాల్గొన్నారు. వరి నేలకొరిగిన పొలాలకు తక్షణ రక్షణ చర్యల కోసం వారు సూచనలు చేశారు. వరి పంట నష్టపోయిన వారికి ఎకరానికి రూ.10 వేల చొప్పున సాయం అందజేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారని గుర్తుచేశారు. ముఖ్యంగా గుండ్లకమ్మ వాగు పరిసరాల్లో రవాణా నిలిచిపోయిందని చెప్పారు. సీఎం ఆదేశాలతో అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారని తెలిపారు. ముందస్తు అవగాహన ద్వారా ప్రాణనష్టం, పంటనష్టాన్ని గణనీయంగా తగ్గించామని జీవీ పేర్కొన్నారు. విపత్తు సమయంలో కూటమి నాయకులు ప్రజలతో క్షేత్రస్థాయిలో ఉండి ఆదుకున్నారని ఆయన అభినందించారు.

పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గురువారం పరిశీలించారు. నియోజకవర్గంలోని కంభంపాడు, యండ్రాయి, చావపాడు, మద్దూరు, వైకుంఠపురం గ్రామాల్లో నీటమునిగిన పంట పొలాలను పరిశీలించి అనంతరం తుఫాను కారణంగా పాయి వెలగని నిరుపేద కుటుంబాల వారికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ పంట నష్టాన్ని అంచనా వేసి రైతులతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తుతామన్నారు. అధికారులు ఇప్పటికే తుఫాన్ ప్రభావం ఉన్న గ్రామాల్లో పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రైతులను తక్షణమే ఆదుకోవాలి: మాజీ మంత్రి

విశాలాంధ్ర-నాదెండ్ల: చిలకలూరిపేట నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ మంత్రి విడదల రజిని డిమాండ్ చేశారు. గురువారం నాదెండ్ల మండలం తూబాడు, జంగాలపల్లె, చిరుమామిళ్లలో మొంథా తుఫాను కారణంగా ముంపుకు గురైన పంట పొలాలను ఆమె పరిశీలించారు. నాదెండ్ల మండలంలో రైతులు పత్తి 5 వేల ఎకరాలు, మిర్చి 10వేల ఎకరాలలో పంట వేసి నష్టపోయారని తెలిపారు. పంట నష్టాన్ని అధికారులు వెంటనే అంచనా వేసి ప్రభుత్వానికి పంపించాలని, చనిపోయిన పశువుల రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు. మొక్కజొన్న పంటపై ఎకరానికి రూ. 30వేలు, మిర్చి పంట రూ.50 వేలు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆమె వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-దుర్గి : మొంథా తుఫాన్ వరద బాధితులకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాలు మేరకు మండల టీడీపీ ఆధార్యాన నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం గురువారం తలపెట్టారు. ఈ సందర్భంగా దుర్గి, నిదానంపాడు, అడిగొప్పల గ్రామాల్లో 250 మంది వరద బాధితులకు టీడీపీ శ్రేణులు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. యాగంటి నరేష్ (అడిగొప్పల) ఆధ్వర్యంలో కటకం రాంమోహన్ రావు, సూరె క్రిష్ణ, సింగు నాగేశ్వరరావు, వెలిదండి శ్రీనివాసరావు, షేక్ వలి, జక్కా కొండలు, రేవల్లి ఎల్లయ్య, కందుల విజయ్ తదితరులు సరుకులను అందజేశారు.

CHANGE OF SURNAME

KAKARLA PADMA (Old Name) W/o. SRINIVASA RAO Resident of D.No. 134-1-228, Flat No.201, Mosha Sri Residency, Dwaraka Nagar, 8th Line, Nagaralu, Gorantla, Guntur-522034. A.P. I have changed my Surname as **PALETI PADMA** (New Name), W/o. **SRINIVASA RAO.** Hereafter my name is known as **PALETI PADMA** (New Name), W/o. **SRINIVASA RAO.**

కులమతాల మధ్య చిచ్చు రేపుతున్న వైసీపీ: కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి : కులాలు మతాల మధ్య చిచ్చు రేపి పబ్బం గడుపుకుంటున్నా వైసీపీ ముఠా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి, సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చాడన్నారు. జగన్ హయాంలో రాక్షస, అరాచక పాలన సాగించిందన్నారు. శవాలతో రాజకీయం చేస్తున్న రాక్షసుడిని వదిలించుకుని రాష్ట్రం ప్రశాంతంగా ఉంటే ఓర్వలేక కులాల మధ్య మతాల మధ్య కుంపట్లు పెట్టి వైసీపీ ముఠా రాజకీయపబ్బం గడుపుకుంటున్నారన్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తున్న జగన్‌కు తగిన బుద్ధి చెపుతారన్నారు. ప్రత్తిపాడులో మహిళా ఆత్మహత్య చేసుకుంటే వైసీపీ నాయకులు శవ రాజకీయం చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలకు బూతులు తిట్టే స్క్రిప్ట్ జగన్ దగ్గరినుంచే వస్తుందన్నారు. శవాల దగ్గర వైసీపీ నాయకులు గుంట నక్కలుగా కాచుకొని కులాలను రెచ్చగొడుతున్నారన్నారు. విమర్శకు ప్రతి విమర్శ చేసే సంస్కృతి లేదన్నారు. రాష్ట్ర ప్రజలు శాంతి సామరస్యంతో జీవించాలని అభివృద్ధి పథంలో పయనించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కూటమి ప్రభుత్వం శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. చిన్న ఘటన జరిగితే పెద్ద ఘటనగా చూపించటం వైసీపీకి అలవాటైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి: సీపీఐ

విశాలాంధ్ర-నరసరావుపేట : చిలకలూరిపేట రోడ్‌లోని బ్రిడ్జి డౌన్ ఉన్న గుంతలను తక్షణమే పూడ్చివేయాలని, నీళ్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలి ప్రజలకి అసౌకర్యాలు కలిగించకుండా చూడాలని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్ చేశారు. చిలకలూరిపేట బ్రిడ్జి కింద ఉన్నటువంటి భావ పేట దగ్గర మొంథా తుఫాను వల్ల పెద్ద గొయ్యి ఏర్పడిందని, దానివల్ల నీళ్లు ఎటు పోయే పరిస్థితి లేదని వెంటనే నీటిని తొలగించాలని గుంతలను యుద్ధప్రాతిపదికన పూడ్చాలని అన్నారు. మొంథా తుఫాను వల్ల పెద్దఎత్తున వర్షం పడటం వల్ల గుంతలమయంగా నరసరావుపేట పట్టణం తయారైందని ఎమ్మెల్యే చర్య తీసుకొని తక్షణమే మున్సిపల్ అధికారులతో గుంతలన్నీ పూడిపించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ప్రజలు ఇబ్బందులుపడుతున్నారని, ఎక్కడ నీరు అక్కడ నిలువ ఉందని, నీటిని తొలగించాలని, గుంతలను పూడ్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్య క్షులు ఎం.నాగేశ్వరరావు, సీపీఐ నాయకులు అరుణ్, వెంకయ్య, నాగేశ్వరరావు, మధు, హేమంత్, నాని పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **BOKKA SURESH,** S/o.Veeraiah, do hereby declare that My Son **BOKKA BUNNY,** S/o.BOKKA SURESH, R/o.Door No: 20-7-21, Dibbala Meedha, Vaddeswaram Village, Tadepalli Mandal, Guntur Dist, A.P.-522 502. I have changed my son's name as **BOKKA VIAN (New name),** S/o.BOKKA SURESH, Hereafter his Names known as **BOKKA VIAN (New name),** S/o.BOKKA SURESH.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

రమణ సౌజన్య, తండ్రి రమణ కృష్ణారెడ్డి, భర్త మారెళ్ళ యోగిరెడ్డి, వయస్సు 36, డోర్ నెం. 2-77, బొడ్డురాయి వీధి, చల్లగుండ్ల గ్రామం, నకరికల్లు మం., పల్నాడు జిల్లా వాస్తవ్యురాలైన నేను నాకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 9487/2017ను నా యింటి వద్ద నుండి నరసరావుపేటకు ది. 15-10-2025న ఆటోలో తీసుకొని వస్తుండగా రావిపాడు రోడ్డులో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల పైన తెలిపిన చిరునామాకు లేదా క్రింద తెలిపిన నెంబరుకు తెలుపగలరు.

రమణసౌజన్య, సెల్-7353506789

వరద నీరు నివాస ప్రాంతాల్లోకి రాకుండా పటిష్ట చర్యలు

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కృష్ణానది వరద నీరు నివాస ప్రాంతాల్లోకి రాకు ండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. కృష్ణానదిలో నాలుగు లక్షల క్యూసెక్కుల కంటే ఎక్కువగా నీరు విడుదల చేయటంతో పాటు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో కృష్ణానది పరివాహక ప్రాంతాలైన రామలింగేశ్వర నగర్, సాయిరాం కట్ పీసెస్, బసవతారక నగర్ ప్రాంతాలను కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామలింగేశ్వర నగర్ రిటైనింగ్ వాల్ వద్ద నివసిస్తున్న ప్రజల నివాస ప్రదేశాల్లోకి వరద నీరు రాకుండా ఉండేందుకు సాయి రాం కట్ పీసెస్, పోలీస్ కాలనీ, భూపేష్ గుప్తా నగర్, రణధీర్ నగర్, మెట్ల బజార్ ప్రాంతాల్లో మోటార్లు ద్వారా చర్యలు తీసుకుంటున్నామనితెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కే.షమ్మీ, సీఈ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, సీఎంవోహెచ్ కె.అర్జునరావు, సీసీపీ కే.సంజయ్ రత్నకుమార్, ఎస్ఈ సత్య కుమారి, సామ్రాజ్యం, ఏఎంవోహెచ్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, ఏసీపీ మోహన్‌బాబు, ఈస్ట్ తహసీల్దార్ ఆర్.రోహిణి దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

వరద ప్రాంతాల్లో పర్యటించిన 'కాగిత'

విశాలాంధ్ర - కృత్తివెన్ను: మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలలో శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం పర్యటించారు. తుఫాన్ కారణంగా జరిగిన నష్టం గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పడిపోయిన విద్యుత్ స్తంభాలను, మునిగిన రోడ్లను, మునిగిన చేలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ఒడుగు తులసిరావు, టీడీపీ మండల అధ్యక్షులు నాగిడి చెన్నకేశవరావు, బస్వాని బంగార్రాజు, బోర్రా ఏడుకొండలు, సూరగాని బ్రహ్మం, చేకూరి వెంకటరావు , దాసరి బాలయేసు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర- మైలవరం: తుఫాన్ వల్ల దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలను గురువారం రైతు సంఘం నాయకులతో కలిసి మండలంలోని పుల్లూరు, చంద్రగూడెం, కొత్తగూడెం గ్రామాలలో పరిశీలించారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ తుఫాను ప్రభావం వల్ల చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయని దీంతో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొందన్నారు. వరి హెక్టారుకు రూ.50 వేలు, పత్తి ఎకరానికి రూ.30 వేలు, మినుము తదితర పంటలకు ఎకరానికి రూ.20 వేలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు రావుల సుబ్బారావు, సీఐటీయూ మండలకార్యదర్శి సిహెచ్ సుధాకర్, రైతు సంఘం నాయకులు సిహెచ్ సుబ్బారెడ్డి, వజ్రాల శ్రీనివాసరెడ్డి, రైతులు గువ్వల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలంపల్లి డ్యాంను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పరిశీలన

విశాలాంధ్ర-వత్సవాయి: మొంథా తుఫాన్ ప్రభావంతో మున్నేరు వరద ఉధృ తంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య) పోలంపల్లి వద్ద మున్నేరు డ్యామ్‌ను కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రభావం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్యామ్ పైభాగంలో చిన్న బొంగపడి కాల్వలోకి నీరు చేరుతున్న విషయాన్ని గమనించిన స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు రైతులతో కలిసి ముందుగానే ట్రాక్టర్లు, జేసీబిలతో మట్టి తోలించి పూడ్చడంపై ఎమ్మెల్యే తాతయ్య వారిని అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-బంటుమిల్లి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం విజిలెన్స్ అవగాహన వారోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్.ఎస్.జగన్‌మోహన్‌రావు సభాధ్యక్షతలో ఈ సదస్సు జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్స వం సందర్భంగా రాజమండ్రి ఓఎన్‌జీసీ ప్రతిష్టాత్మకంగా నిఘా అవగాహన వారోత్సవాల సదస్సులు పాఠశాలల్లో, కళాశాలల్లో నిర్వహిస్తున్న క్రమంలో నేడు ఈ సదస్సు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఓఎన్‌జీసీ పాఠశాలల్లో, కళాశాలలో చేస్తున్న ఇతోధికమైన కార్యక్రమాలను ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ .యస్.జగన్ మోహన్ రావు తెలియజేస్తూ, అక్రమదారుల్ని, అక్రమమైన కార్యకలాపాలను నిరోధించడంలో విద్యార్థులు ప్రముఖ పాత్ర వహించవలసిందిగా హితబోధ చేశారు. ఈ సందర్భంగా నిఘా మన ఉమ్మడి బాధ్యత అనే అంశం మీద వ్యాస రచన, వక్తృత్వ పోటీలు తెలుగు, ఆంగ్ల భాషల్లో వేరు వేరుగా నిర్వహించబడ్డాయి. వీటిలో విజేతలకు ఓ ఎన్ జి సి అధికారులు ప్రత్యేకమైన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.దేవజయరాజు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఆర్. హిమాలినీ దేవి, ఎన్. ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.జి.బి.ఆనందకుమార్, కంప్యూటర్స్ శాఖ అధిపతి డాక్టర్ కె సత్య రాజేష్,అధ్యాపకులు రామారావు, జ్యోత్స్న, చలంప్రసాద్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్త సురేంద్రబాబు మృతి

విశాలాంధ్ర-గన్నవరం : ప్రముఖ పరిశ్రామికవేత్త ముక్కామల సురేంద్రబాబు(66) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయనను ఇద్దరు కుమారైలు భార్య ఉన్నారు.ఆయనను టవల్స్ కంపెనీ సురేంద్రబాబు అంటే గుర్తు తెలియని వ్యక్తి ఎవరు ఉండరు. వామపక్ష పార్టీలకు ఆర్థిక తోర్పాటు అందించే వారు. ఆయన భౌతికకాయానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, విజయవాడ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్రావు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస రావు మాజీ ఎంపీ మాగంటి బాబు, మాజీ ఎమ్మెల్యే దాసరి వెంకట బాలవర్ధన్ రావు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ తణుకు ఎమ్మెల్యే ఆరుమూడి రాధాకృష్ణ, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, మణిపాల్ ఆసుపత్రిఅధినేత సురేష్, సినీ నిర్మాత ప్రముఖ బిల్డర్ కేవీల్ నారాయణ, సెయింట్ జోన్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, అంజిబాబు, గన్నవరం నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి కృష్ణాజిల్లా రైతు సంఘం అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వర రావు, రాష్ట్ర ఎస్టీయూ మాజీ అధ్యక్షులు పెద్దు వెంకటరత్నం, కార్యవర్గ సభ్యులు కట్టవరపు విజయరావు, చాగంటి పాటి వెంకటేశ్వరరావు, తదితరులు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువారం ఉదయం 11 గంటలకు అంతిమయాత్రలో వేలా దిమంది తరలి వెళ్లారు.

అనంత లక్ష్మయ్య సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-గంపలగూడెం: గంపలగూడెం మండలం ఊటుకూరు సీపీఐ గ్రామ శాఖ సీనియర్ సభ్యుడు అమరజీవి అనంత లక్ష్మయ్య సంస్మరణ సభ ఊటుకూరు లోని కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ రామిశెట్టి వేణుగోపాలరావు, రామిశెట్టి కృష్ణయ్య, సాహచర్యంలో కలిసి ఊటుకూరులోని పార్టీ నిర్మాణానికి ఆయన ఎంతోకృషి చేశారన్నారు. ఆయన రైతులను సమీకరించి రైతన్న కార్యక్రమాలను గ్రామంలో విస్తృతంగా నిర్వహించేవారన్నారు. అనంత లక్ష్మయ్య ఊటు కూరు గ్రామపంచాయతీ వార్డునెంబర్‌గా పనిచేశారు. గ్రామ అభివృద్ధికి ఆనాటి సర్పంచి రామిశెట్టి వేణుగోపాలరావుతో కలిసి పనిచేశారు. చుట్టపక్కల గ్రామాలలో జరిగినటువంటి భూ పోరాటాలు, ప్రజాఉద్యమాలలో చురుకుగా పాలొన్నార న్నారు. ఊటుకూరు, దుందిరాలపాడు, గాదెవారిగూడెం, నారికేంపాడు వినగడప తదితర గ్రామాలలో జరిగిన పార్టీ భూ పోరాటాలతో ఆనాటి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఆనాడు తునికిపాడులో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ వారం రోజుల శిక్షణ తరగతుల్లో ఊటుకూరు నుంచి పార్టీ సభ్యులను తీసుకురావడంలో బాధ్యత తీసుకున్నారు. మండ లంలోని సీపీఐ కార్యక్రమాలకి ఊటుకూరు నుంచి కార్యకర్త లను పెద్ద ఎత్తున తీసుకొని వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నా రని, అలాంటి కార్యకర్త స్ఫూర్తిని తీసుకొని ఊటుకూరులోని గ్రామశాఖను బలోపేతం చేయాలని, మండల పార్టీ కార్యక్రమాలను కూడా విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ఆయనకిచ్చే ఘనమైన నివాళి ఇదేనని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ తిరువూరు నియోజకవర్గ పార్టీ కార్య దర్శి షేక్. నాగుల మేరా, సీపీఐ మండల నాయకులు ఉన్నం సాంబశివరావు, సిద్ధికొండలరావు, పార్టీ సభ్యులు సిద్ది వైకుం ఠరావు, మల్లాదికృష్ణ, సిద్దికృష్ణ, తెల్లగారావు, నాగేశ్వరరావు, సూరయ్య, భూలోకరావు, పార్టీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



విశాలాంధ్ర-మైలవరం: ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైల వరం గ్రామంలో మైనార్టీ సోద రుడు షేక్ జానీ, హరిజవాడకు చెందిన తొమ్మండ్రు మల్లేశ్వర రావులు అకాల మరణం చెం దగా, తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్, టిడిపి శ్రేణులతో కలిసి, ఒకవైపు మొంథా తుఫాన్ సహాయక చర్యలలో పాల్గొంటూ, మరోవైపు గ్రామంలో చనిపోయిన రెండు కుటుంబాలను సందర్శించి, పార్టీ నాయకులతో కలిసి మృతదేహాల వద్ద నివాళులర్పించారు. మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌స్ఫూర్తితో పార్టీ నాయకులతో కలిసి తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ ఆర్థిక సాయం అందజేశారు. మండల పార్టీ సెక్రటరీ దూరు బాలకృష్ణ, టౌన్ పార్టీ అధ్యక్షుడు కరీం దాదా, తెలుగు యువత పాల్గొన్నారు.

కల్వర్టులోకి లారీ - త్రుటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేటలో ఒక కంటైనర్ లారీ కల్వర్టులోకి దూసుకెళ్లగా, అదృష్టవశాత్తు ఎవరికీ ప్రమాదం సంభవించలేదు. హైదరాబాదు నుంచి విజయవాడకు కూరగాయల లోడుతో బయలుదేరిన ఈ లారీ తిరువూరు వద్ద దారి తప్పి విస్సన్నపేట వైపు వచ్చింది. స్థానిక పుల్లేల రోడ్డులోని వికాస్ కళాశాల వద్ద ప్రధాన రహదారిపై ఇరుకుగా, రెండువైపులా ఎటువంటి వంతెనలు లేకుండా నిర్మించిన కల్వర్టు వద్ద అదుపు తప్పి, కల్వర్టులోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ప్రమాదంలో వాహనంలో ఉన్న డ్రైవర్, క్లీనర్‌కు ఎటువంటి గాయాలు కాలేదు.

గ్రామపంచాయతీల్లో శానిటైజేషన్

విశాలాంధ్ర-కూచిపూడి: మొంథా తుఫాను గ్రామా లను అతలాకుతలంచేసి వెళ్లి పోగా దోమలు అంటు రోగాలు ప్రబలకుండా పంచాయతీలుపరిశుభ్రతపైదృష్టి పెట్టాయి. మండల అభివృద్ధి అధికారిణిదయాలసుహాసిని, మండల ఇన్‌ఛార్జ్ ఈ.వో.పి.ఆర్.డీ. ఈడే వీరహను మాన్ గౌడల ఆదేశాలతో గురువారం మండలంలోని 21 గ్రామాలలో శానిటేషన్ క్లోరినేషన్ నిర్వహించారు. మండలంలో మేజర్ గ్రామాలైన మొవ్వలో కార్యదర్శి కేవీ సోమేశ్వర రావు, కోసూరులో ఎన్ శ్రీలక్ష్మి, కాజలో రాంబాబు, పెదపూడి, అయ్యంకి, భట్లపెనుమర్రు పెదసనగల్లు గ్రామాల కార్యదర్శి అయిన వి ప్రభుకుమార్, కూచిపూడి, మంత్రి పాలెం, నిడుమోలులో ఈడే వీర హనుమాన్ గౌడల పర్యవేక్షణలో శానిటేషన్, బ్లీచింగ్ చల్లించడం, లైట్లు వేయడం కార్యక్రమాలను నిర్వహించారు.

యుద్ధప్రాతిపదికన పూడికపనులు పూర్తవ్వాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి : మొంథా తుఫాను తీవ్రతతో దెబ్బ తిన్న పంట పొలాలను రక్షించుకోవలనట్లే మురుగుకాలువలలో పూడుకుపోయిన తుడు, గుర్రపుడెక్క, చెత్తను యుద్ధప్రాతిపదికన తొలగిస్తే పంటలు ఎక్కువశాతం దెబ్బతినకుండా ఉంటాయనే ఉద్దేశంతో పనులు ప్రారంభించడం జరిగిందని పెడన నియోజక వర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని పెదతుమ్మిడి మేజర్ మురుగుకాలువ డ్రైన్ల పనులను గురువారం శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లడుతూ మొంథా తుఫాను కారణంగా ఎగువనుంచి గుర్రపుడెక్క, తుడుకాడ, చెత్తాచెదారంతో పెదతుమ్మిడి మేజర్ మురుగు కాలువ పూడుకుపోవడంతో ఎక్కువశాతం పంటపొలాలు నీటమునిగి ముప్పుకు గురైయాయన్నారు. మురుగుకాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తుడుకాడ, చెత్తాచెదారం తొలగిస్తే పొలాల్లో నీరుబయటకు పోయే ఆస్కారవున్నందున ప్రొక్లయిన్ సాయంతో యుద్ధప్రాతిభదికన పనులు ప్రారంభించారన్నారు.గ్రామాల్లో మొంథా తుఫాను తీవ్రతతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి, ఇప్పటివరకు జరిగిన నష్టం పై ఉన్నతాధికా రులతో ఆరాతీశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కాగిత పూర్ణచంద్రరావు, డీసీ చైర్మన్ బొర్రా కాశీ, మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

నందమూరికి ఘన నివాళులు

విశాలాంధ్ర- విస్సన్నపేట : ఇటీవల మృతి చెందిన టీడీపీ నేత నందమూరి వెంకట్రావుకు గురువారం పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పిం చారు. నందమూరి సంస్మరణ కార్యక్రమం స్థానిక కాకతీయ కల్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. వెంకట్రావు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఎస్సీ కమీషన్ చైర్మన్, మాజీ మంత్రి కేఎస్.జవ హర్, ఆర్గానిక్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శావల దేవదత్, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, తహశీ ల్దారు కె.లక్ష్మీకల్యాణి, కాకతీయ కమ్మసేవాసమితి అధ్యక్షుడు చలసాని వెంకటేశ్వరరావు సహ పలువురు ప్రముఖులు నివాళు లర్పించినవారిలో ఉన్నారు.

నష్టపరిహారం కొరకు పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - పమిడిముక్కల: ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా పంట నష్ట పోయిన రైతులు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారానికి క్రింది తెలిపిన వివరాలు రైతు సేవా కేంద్రంలో నిర్ణీత సమయంలో అందజేయాలని ఎం ఏఓ గణేష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, పట్టాదారు పాస్ బుక్ జిరా క్సులు రైతు సేవా కేంద్రంలో సిబ్బం దికి అందజేయాలని తెలిపారు.

CHANGE OF NAME

I, **RUCHI PRADHAN** (Maiden Name) W/o. Abhilash Sirigiri residing at # 67-11-06, Darsi Bazaar, Patamata, Vijayawada, Krishna District, A.P. Have changed my name to **Ruchi Abhilash Sirigiri** Here after my name is known as **RUCHI ABHILASH SIRIGIRI**

CHANGE OF NAME & SURNAME

I, **MANJU LALWANI (Old Name) W/o GURNANI SATISH** Resident of Door. No. 33-11-4, Sai Guru Nivas, Netaji Street, Visalaandhra Road, Machavaram (Po) VTC : Vijayawada (Urban), N.T.R. Dist.,- 520 004, A.P. I have Changed my Name and Surname as **KASHISH GURNANI (New Name & Surname) W/o GURNANI SATISH.** Hereafter my Name is known as **KASHISH GURNANI (New Name) W/o GURNANI SATISH.** for all purposes.

పేరు మార్పు

నేను గండికోట దుర్గ రాణి, భర్త: గండికోట రాము నివాసం డోరు నెం.74-14-17/7, సంజీవ్ గాంధీనగర్, కృష్ణనగర్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. నా కుమారుని యొక్క నామ ధృవీకరణ పత్రంలో నా పేరును గండికోట దుర్గ రాణికి బదులుగా లక్ష్మీ అని తప్పుగా పేర్కొన్నారు. అందువల్ల నా పేరును గండికోట దుర్గ రాణి అని సరిచేయమని విజయవాడలోని నోటరి పబ్లిక్ సమక్షంలో జారీ చేయబడిన అఫిడవిట్ తేది: 24/10/2025 ప్రకారం సంబంధిత అధికారులను అభ్యర్థిస్తున్నాను.

మునేటి వరదను మంత్రి పరిశీలన

విశాలాంధ్ర- కంచికచర్ల: మొంథా తుఫాన్ వల్ల రాష్ట్రంలో భారీ స్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఎగువ ప్రాంతం తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు మునేరుకు భారీగా వరద చేరుతోంది. గురువారం సాయంత్రం మంత్రి సత్య కుమార్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్యతో కలిసి కంచికచర్ల మండలం కీసర బ్రిడ్జి వద్ద మునేరు వరద ప్రవాహాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. వరద ఉధృతి, తీర గ్రామాల పరిస్థితి గురించి జిల్లా ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాటా ్లడుతూ మొంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా భారీ స్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉందని ముందుగానే ప్రభుత్వం గ్రహించింద న్నారు. సమర్థవైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తుఫాన్ కు వారం రోజుల ముందు నుండే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో ప్రాణ, ఆస్తి నష్టం నివారించగలిగామ న్నారు. మునేరుకు ఇటీవలి వరకు కేవలం 3 వేల క్యూసెక్కుల వరద ప్రవహించిందని, తుఫాన్ ప్రభావంతో గురువారానికి మునేరు వరద 1.5 లక్షల క్యూసెక్కులకు చేరిందన్నారు. దీనివల్ల పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలం లింగాల వద్ద కాజ్ వే పై వరద ప్రవహించి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయన్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులను అప్రమత్తం చేశామన్నారు. నష్టం తీవ్రతను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టం వివరాలను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్తామ న్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, సీపీ రాజశేఖర్ బాబు, నందిగామ ఆర్డీఓ బాలకృష్ణ, ఏసీపీ తిలక్, సీఐ చవాన్, ఏఎంసీ చైర్మన్ కోగంటి బాబు, తహశీల్దార్ నరసింహా రావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తిరువూరు: 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025-26 మండల స్థాయి ఆటల పోటీలో ముష్టికుంట్ల , గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వివిధ పోటీలలో సత్తా చాటి డివిజన్ స్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారని గురువారం పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి.వీరభద్రరావు తెలియజేశారు. ఈ నెల 21న జరిగిన మండల స్థాయి ఆటల పోటీలలో పాల్గొని కబడ్డి లో సిహెచ్ యామిని,కె.శృతి,ఎం.ప్రణతి, కె.అమృత రావు, కె.అఖిల్, జి.శ్రీధర్, ఎం.అక్షయ్ కుమార్, కె.అరుణ్ కుమార్,కె.రిషి విద్యార్థులు కబడ్డీలో ఘనత సాధించారు. ఖోఖో ఆటలో కె.శ్యామ్‌రాజ్, కె.అజయ్, కె.బిట్టు, కె.సందీప్, కె.లక్ష్మి ప్రసన్న, బి. మన్మధరావు విద్యార్థిని విద్యార్థులు విసన్నపేట మండలం నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డివిజన్ స్థాయిలో జరిగే ఆటల పోటీలలో కూడా జిల్లా స్థాయికి ఎంపిక కావాలని క్రీడాకారులకు, వారికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ కృష్ణ ప్రసాద్, ఎం.నరేష్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

ఆకర్స్ యూనియన్ నాయకుడు అడ్డూరి మృతి

విశాలాంధ్ర-విజయవాడ: ఆకర్స్ యూనియన్ సభ్యుడు అడ్డూరి సురేష్ (39) మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత రెండు సంవ త్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. మృతివార్త తెలుసుకున్న యూనియన్ ప్రధాన కార్యదర్శి కొట్టు రమణారావు గురువారం సురేష్ నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. 20సంవత్సరాలు యూనియన్‌లో చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. నివాళులర్పించినవారిలో యూనియన్ సభ్యులు నీలం నాయుడు యాకోబు, నాని, సాయి, ఎస్ రవి తదితరులతో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మునేటికి భారీ వరద నీరు

రాకపోకలు బంద్

విశాలాంధ్ర-వత్సవాయి : మెంథా తుఫాన్ ప్రభావంతో మున్నేరు వరద ఉధృ తంగా ప్రవహిస్తుంది. గత రెండు రోజులుగా మున్నేరుకు వరద నీరు ఉధృ తంగా ప్రవహిస్తూ ఉండడంతో లింగాల బ్రిడ్జిపై మరియు పెనుగంచిప్రోలు బ్రిడ్జి పై రాకపోకలు బంద్ అయిపోయాయి. వరద పరివాహక ప్రాంతాలను జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, సీపీ రాజశేఖర్ స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజ గోపాల్ తాతయ్య పరిశీలించారు. అధికారులు అప్రమత్తంగా ఉండటంతో ఆస్తినష్టం ప్రాణం నష్టం జరగకుండా చూసుకున్నారు కావున ప్రజలందరూ కూడా అవసరం ఉంటేనే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు.

ఐఐటీలో గురుకుల పాఠశాల విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర-విజయవాడ: ఇటీవల ఐఐటీ మద్రాస్ స్కూల్ కనెక్ట్ కార్యక్రమ ంలో భాగంగా నిర్వహించిన సర్టిఫికేట్ కోర్సు లలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలకు చెందిన 12 అంబేద్కర్ గురుకుల పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయా సంస్థ జిల్లా కోఆర్డినే టర్ వెల్లడించారు. మొత్తం 311 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, వారిలో 181 మంది విజయవంతంగా కోర్సు పూర్తి చేసి సర్టిఫికేట్లు పొందా రని తెలిపారు. రంగాపురం,, ముప్పాల, కుంటముక్కల గురుకులాలు 100 శాతం ఫలితాలు సాధించి విశేషంగా నిలిచాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్, ఏరోస్పేస్, లా, బయోటెక్నాలజీ లాంటి 10 రకాల కోర్సులు పూర్తి చేసి విద్యార్థులు విజయవంతంగా మెరిట్ సర్టిఫికేట్స్ పొందారని తెలిపారు. ఎనిమిది మంది అధ్యాపకులు ఐఐటీ మద్రాస్ నుండి ప్రశంసాపత్రాలు పొందడం గర్వకారణమన్నారు. విద్యార్థులలో ఫ్యూచర్ స్కిల్స్ పట్ల ఆసక్తి పెంపొందించడంలో గురుకులాల ఈ విజయాలు ఆదర్శప్రాయంగా నిలిచాయని, భవిష్యత్‌లో మరింతమంది విద్యార్థులు ఈ కోర్సులు ద్వారా లాభపడేలా సమన్వయ చర్యలు చేపడతామని ప్రకటించారు.

వ్యవసాయ మంత్రిని కలిసిన మాజీ హోం మంత్రి

విశాలాంధ్ర-నందిగామ: మొంత తుఫాన్ ప్రభావం దెబ్బతిన్న రైతులను పంట నష్టం అందించి త్వరిత గతిన ఆదుకోవాలని మాజీ హోం మినిస్టర్ వసంత నాగేశ్వరరావు కోరారు గురువారం విజయవాడలోని రాష్ట్ర వ్యవ సాయ శాఖ మాత్యులు కింజరపు అచ్చం నాయుడు కార్యాలయంలో ఆయనను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముంత తుఫాను ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజ రపు అచ్చంనాయుడు మాజీ హెూం మినిస్టర్ వసంత నాగేశ్వరరావుకు తెలియపరిచారు ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరుగుతుందని అందిస్తాయి నుండి నివేదికలు అందిన వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని తెలియపరిచారు మాజీ హోం మినిస్టర్ వసంత నాగేశ్వరావు మాట్లాడుతూ తీవ్రంగా నష్టపోయిన రైతులను ఎకరాకు 10 వేలు తగ్గకుండా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పకృతి వైపరీత్యాల వలన ప్రతి ఏటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మొంథా తుఫాను పై దృష్టి సారించి భారీగా నష్టాన్ని జరగకుండా కాపాడారన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు త్వరితగతిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి తెలిపారు.

జగన్‌ను కలిసిన కడవకొల్లు నరసింహారావు

విశాలాంధ్ర - అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గ దివి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు గురువారం తాడేపల్లిలోని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో మాజీ ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా దివిసీమలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, మొంథా తుపాను వల్ల సంభవించిన పంట నష్టం గురించి ఆయన వివరించారు. తుఫాను వలన దివిసీమ రైతులు భారీ నష్టాన్ని ఎదుర్కొంటున్నారని, గత వైసీపీ ప్రభుత్వం కాలంలో ప్రభుత్వం స్వయంగా రైతుల పొలాలకు ఇన్సూరెన్స్ ప్రీమియంలు చెల్లించిందని, అందువల్ల పంటలు నష్టపోయినప్పుడు వారికి భరోసా లభించి ందని జగన్‌కి వివరించారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇన్సూరెన్స్‌లు కట్టకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి నష్టపరిహారం అందని ద్రాక్షగా మారుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిపించి రైతులకు న్యాయం చేసేలా కృషి చేయా లని జగన్‌ని కోరినట్లు ఆయన చెప్పారు. అనంతరం అవనిగడ్డ నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులు, స్థానికసమస్యలపై కూడా జగన్‌కు నరసింహారావు వివరించగా, పార్టీని బలోపేతం చేయడంలో మరింత చురుకుగా పాల్గొనాలని జగన్ ఆయనను సూచించినట్లు సమాచారం.

మెడికల్ కాలేజీలు పీపీపీ విధానాన్ని విరమించుకోవాలి

ఏఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు

విశాలాంధ్ర-గన్నవరం: రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీల పిపిపి ప్రధానమే విరమించుకోవాలని ఏ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల వలరాజు వలరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజల విద్యార్థులకు తెలియపరచేందుకు ఈనెల 22 నుంచి నవంబర్ 12 వరకు బస్సు యాత్ర ఇచ్చాపురం నుండి హిందూ పురం వరకు జాత నిర్వహించారు జాతలో భాగంగా గురువారం గన్నవరం చేరుకోగా గన్నవరం సీపీఐ కార్యదర్శి కాట్రగడ్డ రామ చందర్ జోషి, పట్టణ కార్యదర్శి నూతక్కి రామ్మోహన్‌రావు, కార్యవర్గ సభ్యులు కట్టా వరపు విజయరావు చాగంటి వెంకటేశ్వ రావు భవాని ప్రసాద్ తదితరులు స్వాగతం పలికారు తొలుతా మూడు బొమ్మలు సెంటర్లో అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో నెల కొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబ ర్స్మెంట్ 6400 వేల కోట్లు బకాయి ఉందని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మెడికల్ కాలేజీలు పీపీపీ విధానాన్ని వెనుక తీసుకోవాలని అంబేద్కర్ ఆశయాలను ప్రభుత్వం తుంగలో తొక్కు తోందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి విఫలం చెందారని ఆరోపించారు.

అధికారులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-మైలవరం : రైతులెవరూ అధైర్య పడవద్దని, నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మొంథా తుఫాను వల్ల జరిగిన పంట నష్టాన్ని ఖచ్చితంగా అంచనా వేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మైలవరం నియోజకవర్గంలో తుఫాను కారణంగా సంభవించిన వరదల వల్ల జరిగిన నష్టంపై వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులతో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా వరిపైరు చేతికి వచ్చే దశలో ఈ విధంగా నీటమునగటం చాలా బాధాకరం అన్నారు. అలాగే పత్తి కూడా వరుసగా వర్షాల నేపథ్యంలో రైతులకు చేతికి అందకుండా పోతోందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, వాణిజ్య పంటలు చాలా చోట్ల దెబ్బతిన్నాయన్నారు. కౌలు రైతులకు కూడా వారికే నష్టపరిహారం ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అలానే వరి, పత్తి పైర్లలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. రైతులకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పంట నష్టం తీవ్రత తగ్గించాలని ఆదేశించారు.

ముంపు ప్రాంత ప్రజలను తరలించండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కృష్ణానది పరివాహక ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ గురువారం కృష్ణవేణి ఘాట్, క్రాంబే రోడ్డు, హెచ్‌బి కాలనీ, చిట్టినగర్ స్వరంగం, కేటీ రోడ్డు, నెహ్రు రోడ్డు, లో బ్రిడ్జ్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథ తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాల కారణంగా నదీ పరివాహక ప్రాంతంలోని ఉపనదులలో ఆకస్మిక వరదలు సంభవిస్తున్నందున కృష్ణానదీ ప్రవాహం మరింత ఉధృతంగా పెరిగే అవకాశం ఉన్నందున, కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. మొంథ తుఫాను ఈదురు గాలుల వల్ల రహదారులు, డ్రైయిన్లలో పడిన చెట్ల కొమ్మలు, చెట్లు, ఆకులను తొలగించి రోడ్లు, డ్రెయిన్లు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం హెచ్‌బి కాలనీలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన ఆయన త్రాగునీరు, వాడుక నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపం ఉండరాదని, క్యాంటీన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ క్యాంటీన్లకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యతను నోడల్ ఆఫీసర్లదేనని అన్నారు. ఈ పర్యటనలో డీసీపీ చంద్రబోస్, ఈఈ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం అండ : మేయర్ కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తుఫాన్ అనంతరం వెంటనే ప్రభావిత కుటుంబాలకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉండడం బాధితులకు ఎంతో భరోసాని ఇస్తుందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గురువారం అంకమ్మనగర్, చౌత్రా సెంటర్లలో తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అందించిన నిత్యావసర వస్తువుల కిట్లను అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు వారికి ప్రభుత్వం అండగా నిలిస్తే వారు కోలుకోవడానికి వీలు కల్గుతుందన్న లక్ష్యంతోనే ప్రభుత్వం సత్వర సహాయం ప్రకటించింద న్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, కార్పొరేటర్లు అడకా పద్మావతి, ఖాజా మొహిద్దీన్ చిష్టి, ఈరంటి వరప్రసాద్, గుంటూరు పశ్చిమ, తూర్పు తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, సుభాని, నోడల్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మూడు రోజుల్లో పీఎం జీవన జ్యోతి ఇన్సూరెన్స్ క్లైమ్ చెల్లింపు

విశాలాంధ్ర - కృత్తివెన్ను: ప్రధానమంత్రి జీవన్ జ్యోతి ఇన్సూరెన్స్ క్లైమ్‌ను మూడు రోజుల్లోనే చెల్లించినట్లు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ కృత్తివెన్ను శాఖ మేనేజర్ కే వరుణ్ సాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్డపర్ర గ్రామానికి చెందిన రాయపురెడ్డి వీర వెంకట లక్ష్మీ కుమారి గతవారం మరణించారని తెలిపారు. మరణించిన వ్యక్తికి బ్యాంక్ ఖాతా ద్వారా పీఎం జీవన్ జ్యోతి ఇన్సూరెన్స్ కవరేజ్ ఉందని తెలిపారు. ఖాతాదారు మరణించిన మూడు రోజుల్లోనే ఇన్సూరెన్స్ నష్టపరిహారం 2 లక్షల రూపాయలు చెక్కును నామినీకి అందించినట్లు ఆయన తెలిపారు. 18 నుండి 50 సంవత్సరాలు లోపు ఉన్న ప్రతి ఖాతాదారుడు 436 రూపాయలు చెల్లించి పిఎం జీవన్ జ్యోతి పథకం ద్వారా ఇన్సూరెన్స్ కవరేజ్ తీసుకోవచ్చని తెలిపారు. అతి తక్కువ ప్రీయంతో ఇన్సూరెన్స్ కవరేజ్ పొందే అవకాశం ఈ పథకంలో ఉందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పాఠశాలల హెచ్‌ఎంలతో సమీక్షా సమావేశం

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ మండలంలోని ప్రతి పాఠశాల హెచ్‌ఎంలు విద్యార్థుల ఆధార్ అఫ్ డెట్, పాఠశాల మౌలిక వసతులపై దృష్టి పెట్టి విద్యార్థులకు మంచి భోదన అందజేయాలని ఎంఇఓలు బాలాజీ, రజినీలు అన్నారు. గురువారం స్థానిక ఎంఇఓ కార్యాలయంలో మండలంలోని పాఠశాలల హెచ్‌ఎంలతో సమీక్ష సమావేశాన్ని ఎంఇఓలు బాలాజీ, రజనీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి పాఠశాలలో 10లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవలన్నారు. పాఠశాలకు కావాలసిన మౌలి వసుతులను గుర్తించి వాటి సమాచారం అందజేయాలన్నారు. విద్యార్థుల ఆధార్ అఫ్ డెట్‌ను వేగవంతం చేయాలని చూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాఠశాలల హెచ్‌ఎంలు, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-తిరువూరు: జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వం రావు, సీపీఐ నియోజకవర్గ పార్టీ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, సీపీఐ నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు ఉన్నం సాంబశివరావు, సీపీఐ మండల సహాయ కార్య దర్శి సిద్ధి కొండలరావు నియోజకవర్గంలో పర్యటించి తుఫాన్ వల్ల గాలి, వానకి పడిపోయిన వివిధ రకాల పంటల పొలాలను గురువారం పరిశీలించడం జరిగి ంది. పర్యటనలో భాగంగా తిరువూరు, గంపలగూడెం, పరిసర ప్రాంత గ్రామాలైన ఊటుకూరు, చోడవరం పెద్దవరం గ్రామాలలో మిరప చేను పత్తి చేను వరి పంటలను పరిశీలించడ జరిగింది. పంట నష్టపోయిన రైతులతో సిపిఐ అండగా ఉంటుందని సిపిఐ బృందం భరోసా ఇచ్చింది.జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ మొంతా తుఫాను వలన గత మూడు రోజులుగా విసిన గాలులు పెద్ద ఎత్తున కురిసిన భారీ వర్షాలకు పత్తి ,మిరప, వరి, పడిపోయిన పంట పొలాలు,మొదలకు పంటల్లో నీరు నిలబడి,వరి పంట కుళ్ళి నీళ్లలో వడ్లు నాని మొక్కలు వచ్చే పరిస్థితి ఉంది రైతు ఆరుగలం పండించిన చివరికి చేతికి అందే దిశలో అతివృష్టి, అనావృష్టికి రైతు బలైపోతున్నాడు. వేల, లక్షల్లో పెట్టుబడి పెట్టి రైతు నష్టపోతున్నాన్నారు. కౌలు రైతులు, రైతుల దగ్గర నుంచి వివిధ రకాల పంటల పొలాలను కౌలుకు తీసుకొని కవులు ముందు గానే చెల్లించి వేల రూపాయల పెట్టుబడి పెట్టి పండిం చిన పంట చేతికందకపోగా లక్షల్లో అప్పుల ఫాలో అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత కష్టపడి పండించిన పంటలు చేతికందకపోతే రైతు కుటుంబాలు రోడ్డున పడిపోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార పంటలకు వరి ఎకరానికి 30 వేల రూపాయలు, మొక్కజొన్న మొక్కజొన్న, వగైరాపంటలకు ఎకరానికి 50,000. చొప్పున నష్ట పరిహారం చెల్లించాలి డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వము వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించాలన్నారు.రైతు.కౌలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికే నాలుగు నెలల పాటు వర్షాలు పడటం వలన వివిధ పంట పొలాలు. కూచించు కుపోయి ఆకులు పసుపు రంగులో వచ్చినాయి. ఇప్పటికే కాసిన పత్తి కాయలు చేతికొచ్చిన పంట వర్షాలకు నల్లబడి పత్తి పనికి రాకుండా పోయింది.కాతకు వచ్చిన కాయల గూడ పురుగుబడి కాయల కుళ్ళిపోయి చెట్లు మండాలు గా మారినాయి రైతులు వేలాది రూపాయల నష్టం వాటిల్లింది.మిరప పంటలు కూడా చేతికందేటట్టు లేదు ఇదేవిధంగా ఇంకా కొన్ని రోజులు ఇలాగే వర్షాలు పడినట్లయితే రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని వాపోయారు. గ్రామాలలో వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా సౌకర్యం కల్పించాలని. సబ్సిడీతో కూడిన విత్తనాలు ఎరువులు పురుగుమందులు మొదలగు సౌకర్యాలు కల్పించాలని. ఈ మూడు రోజుల తుఫాను ప్రభావిత ప్రాంతాలలో వ్యవసాయ కూలీలను కూడా ఆదుకోవాలి. వ్యవసాయ కూలీలు 80% వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు అటువంటి కూలీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులతోపాటు వ్యవసాయ కూలీలను కూడా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మల్లాది కృష్ణ, తెల్లగారపు నాగేశ్వరరావు, సిద్ధి కృష్ణ, వనమాలి, భూలోకరావు, రవి, తదితరులు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిబంధనలను సడలించాలి

- ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్
- పూర్తిస్థాయిలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఘంటసాల : ఎకరాకు 30 వేలు మెంతా తుఫాన్ ప్రభావంతో తీరప్రాంతాల్లో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం కొన్ని నిబంధనలను సడలించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని శ్రీకాకుళంలో పడిపోయిన వరి పంటను గురువారం కే వి వి ప్రసాద్ రైతు సంఘంతో పరిశీలించి ఎంతో ఆవేదన చెందారు. ఈ మెంత తుఫాన్ రైతుల నడ్డి విరిచేసిందని అన్నారు. ఇప్పటివరకు ఎకరాకు 26 వేలు ఖర్చు పెట్టామని పడిపోయిన పంట గింజగారాదని అన్ని తప్పలైపోతాయని రైతులు తమ గోడు విన్నవించుకుంటు న్నారన్నారు. ప్రతి రైతుకి పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలని అలాగే విత్తనాలు ఎరువులు నూరు శాతం సబ్సిడీపై ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పడిపోయిన వరి పంట ను కొయ్యటానికి యాంత్రికరణతో కుదరదని కేవలం మనుషులతోనే కోయించాలని, కాస్త ప్రభుత్వం ఆలోచించాలని ఆయన కోరారు. ఉపాధి హామీ పథకంను ఈ రైతులకు ఉపయోగపడేలా చేయాలని ప్రతి రైతుకు నష్టం జరగకుండా చూడాలని ఆ విధంగా అంచనాలు తీసుకొని ప్రతి రైతుకు న్యాయం చేయాలని కోరారు. అలాగే వాణిజ్య పంటలకు వస్తే అరటి, కంద, పసుపు, చెరకు, పూర్తిస్థాయిలో తోటలు పడిపోయాయి, ఒక్కో ఎకరానికి రూ.50వేలు పైన ఖర్చు పెట్టి చేస్తే ఈ మంత తుఫాన్ ఈ విధంగా నష్టపరిచిందని, ఈ వాణిజ్య రైతులు కూడా పూర్తిస్థాయిలో ఆదుకోవాలని, పడిపోయిన పంటను తొలగించడానికి ఎకరానికి పదిహేను వేలు కచ్చితంగా అవుతుందని ఆ యాంత్రి కరణ కూడా ప్రభుత్వం సిద్ధపరచాలని ఆయన కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రాష్ట్ర రైతు నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, అవనిగడ్డ నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు వేమూరి రత్నగిరిరావు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కోడి రాధాకృష్ణ, రైతు సంఘం ఉపాధ్యక్షులు కోడి శ్రీనివాసరావు, నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కొల్లూరు శ్రీధర్ ప్రముఖ రైతులు గోగినేని రత్తయ్య చంటి తదితర రైతులు పాల్గొన్నారు.

వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ మంత్రి

విశాలాంధ్ర-పెనమలూరు : తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు భరోసా కల్పించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, మన ప్రియతమ ముఖ్య మంత్రి చంద్రబాబు దృష్టికి క్షేత్ర స్థాయి పరిస్థితులకు వివరిస్తామని వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బోడే ప్రసాద్ రైతులకు భరోసా ఇచ్చారు. పెనమలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విజ్ఞప్తి మేరకు మంత్రి అచ్చెన్నాయుడు, తాడిగడప గ్రామంలో రైతు రాజబాబు పొలంలో మొంథా తుఫాన్ ప్రభావం, తీవ్రంగా వీచిన గాలులకు నేలకొరిగిన, నష్ట పోయిన ఉద్యానవన పంటలు అరటి, కంద, కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామంలో నేలకొరిగిన వరి పంట చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్, రైతు పెట్టుబడి, నష్టపోయిన పరిస్థితులను మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు న్యాయం జరిగేలా విజ్ఞప్తి చేశారు.మంత్రి అచ్చెన్నా యుడు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రైతులకు మేలు జరిగేలా ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నారని, గడచిన రోజున ఏరియల్ సర్వే చేసిన సీఎం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి వాస్తవ గణాంకాలు ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారని, రైతులకు నష్టపరిహారం అందించేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక నాయకులు అనుమోలు ప్రభాకరరావు, ఎంపీపీ కోయా ఆనంద్, నర్రా చంటి, ప్రవీణ్, పీతా గోపి , సంగెపు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌కు రైతుల విజ్ఞప్తులు

విశాలాంధ్ర-చల్లపల్లి: దివిసీమ పర్యటన ముగించుకుని తిరిగి వెళుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు చల్లపల్లి మండలం పాత మాజేరులో రైతులు వరి కంకులతో స్వాగతం పలికారు. రైతులను చూసి కారు ఆపిన పవన్ వారికి అభివాదం చేశారు. తుఫాను ప్రభావంతో పాలుపోసుకునే దశలో ఉన్న వరిపంట దెబ్బతిందనీ, గాలులకు కంకులు రాలిపోయాయని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల చేతిలోని వరి పైరును చూసిన ఉప ముఖ్యమంత్రి ప్రభుత్వం ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు. అధికారులకు తెలియచేసి రైతులను ఆదుకునేలా చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపముఖ్య మంత్రి తో కరచాలనం చేసేందుకు మహిళలు, యువత ఉత్సాహం చూపగా, పలువురు సెల్ఫీలు దిగేందుకు, ఫొటోలు తీసుకున్నారు.

మోపిదేవిస్వామిని దర్శించుకున్న డీప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర-మోపిదేవి : కృష్ణా జిల్లాలోని మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గురువారం భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. దేవస్థాన ప్రాంగణానికి వచ్చిన పవన్ కళ్యాణ్‌ని ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూదన్‌రావు , ఆలయ అర్చక బృందం ప్రధాన అర్చకులు బుద్దు పవన్‌కుమార్, శర్మ ఆలయ గణాపాటి, నవుడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యేశ్వరశర్మ, పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ సీఎం ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి సంబంధించిన విశిష్ట అర్చనలు, ఆశీర్వచనాలు అందజేశారు.కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి, యువ నాయకులు మండలి వెంకట్రావు (రాజా) జనసేన పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి వారి సేవలో హోం మంత్రి

విశాలాంధ్ర-పెనమలూరు : యనమలకుదురు శ్రీ రామలింగేశ్వర స్వామివారిని గురువారం సాయంత్రం రాష్ట్ర హెూం మంత్రి అనిత దర్శించుకుని స్వామి వారి సేవలో తరించారు. హెూం మంత్రి రాకతో స్వామి వారికి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన వేదపండితులు స్వామి వారి దీవెనలు అందజేశారు. ఆలయ ధర్మకర్త సంగా నరసింహారావు దగ్గరుండి దర్శనాదికాలను చేయించారు. ఆలయాన్ని సందర్శించిన హెూం మంత్రి ఆలయ నిర్మాణం పట్ల సంగా నరసింహారావు దీక్షను అభినందించారు. హెూం మంత్రి రాకతో పోలీసు ఉన్నతాధికారులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.

మొక్కజొన్న పంట కోసం గోద్రెజ్ ఆగ్రోవెట్ నుంచి సరికొత్త కలుపు నివారిణి అషితాక

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని ప్రముఖ విభిన్న వ్యవసాయ వ్యాపారాలలో ఒకటైన గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్, మొక్కజొన్న పంట కోసం ప్రత్యేకంగా రూపొందించిన కొత్త కలుపు నివారిణిని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఐఎస్‌కే జపాన్‌తో కలిసి అభివృద్ధి చేసిన 'అషితాక', భారతదేశంలోని మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన గడ్డి, వెడల్పు ఆకుల కలుపు మొక్కలపై సమర్థవంతమైన నియంత్రణను అందించే ఒక వినూత్న పరిష్కారం. మొక్కజొన్న పంటకు కలుపు మొక్కల బెడద ముఖ్యంగా ప్రారంభ దశల్లో ఒక పెద్ద సమస్యగా ఉంటుంది. అషితాకను 2 నుండి 4 ఆకుల కలుపు దశలో పిచికారీ చేస్తే, ఇది కలుపును చక్కగా నియంత్రిస్తుందని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె. పేర్కొన్నారు.

శామ్‌సంగ్ సొల్యూషన్ ఫర్ టుమారో 2025 విజేతల ప్రకటన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద వినియోగ దారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, తన జాతీయవిద్యా కార్యక్రమం 'శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2025' నాల్గవ ఎడిషన్ విజేతలను ప్రకటించింది. ఈ కార్యక్రమం యువ విద్యార్థులు సాంకేతికతను వినియోగించి తమ స్థానిక కమ్యూనిటీల్లోని వాస్తవ ప్రపంచ సవాళ్లకు సృజనాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడానికిప్రోత్సహిస్తుంది. మొదటి నాలుగు విజేత జట్లు, పెర్సెవియా (బెంగళూరు), నెక్స్ట్ ప్లే.ఏఐ (ఔరంగాబాద్), పారస్పేక్ (గురుగ్రామ్), పృథ్వీ రక్షక్(పలాము) ఐఐటి ఢిల్లీకి చెందిన ఫిట్ ల్యాబ్స్‌లో మెంటర్‌షిప్ మద్దతుతో, తమ ఆవిష్కరణాత్మక ప్రోటోటైప్ లను స్కేలబుల్ రియల్ వరల్డ్ పరిష్కారాలుగా అభివృద్ధి చేయడానికి రూ. 1 కోటి విలువైన ఇంక్యుబేషన్ గ్రాంట్లు అందుకున్నారు. జ్యూరీ ప్యానెల్‌లో శామ్సంగ్ నాయకత్వం, అలాగే విద్యా సంస్థలు, ప్రభుత్వం, పరిశ్రమల నిపుణులు పాల్గొన్నారు. ఈ ప్యానెల్ నాలుగు ప్రధాన నేపథ్య ట్రాక్‌లలో ఫైనలిస్టుల పరిష్కారాలను అంచనా వేసింది.

జియో-బీపీ ఈవీ ఛార్జింగ్ సమీకృత మొబిలిటి కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):విజయవాడ: బెంగళూరులోని దేవనహళ్లి రిటైల్ అవుట్లెట్ లో 28 ఈవీ ఛార్జింగ్ పాయింట్లతో భారతదేశంలో మొదటి, అతి పెద్ద సమీకృత మొబిలిటీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు జియో-బిపి ప్రకటించింది. ఇది దేశం పరిశుభ్రమైన, స్మార్ట్ ప్రయాణం దిశగా దేశ పరివర్తనలో ఒక ప్రధానమైన మైలురాయిని సూచిస్తుంది. దేవనహల్లి అవుట్లెట్ బహుళ-ఇంధనం రిటైల్ సైట్. ఇది పెట్రోలు, డీజిల్, సీఎన్జీని అందించడమే కాకుండా, వైల్డ్ బీన్ కేఫ్. ఇది ఇప్పుడు ఆధునిక ఈవీ ఛార్జింగ్ వేదికను చేర్చింది. 360 కిలోవాట్ వరకు పంపిణీ చేసే 28 ఛార్జింగ్ పాయింట్లతో అత్యంత వేగవంతమైన డీసీ ఛార్జర్స్ ను కలిగిఉంది. ఈ ఫ్లాగ్ షిప్ గమ్యస్థానం ఇంధనం, సీఎన్జీ, ఈవీ, రిటైల్, కేఫ్ అనుభవాలను ఒకే చోటకు తీసుకోవచ్చి, కస్టమర్లు, ప్రయాణికులకు ఒకే విధంగా సౌకర్యాన్ని పునర్నిర్వచిస్తోందని జియో-బిపి ఛైర్మన్ సార్థక్ బెహూరియా పేర్కొన్నారు.

సర్వమానవాళి కోసమే ఛఠ్ పూజ

- భవాని ఘాట్ లో అంగరంగ వైభవంగా ఉత్తరభారతీయుల ప్రత్యేక పూజలు.

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దేశ ప్రజలు సుభిక్షంగా,సుఖ:సంతోషాలతో ఉండాలని ,సూర్యభగవానికి పూజలు నిర్వహిస్తామని,ప్రకృతి,పర్యావరణ పరిరక్షకు ఛఠ్ పూజలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఉత్తరభారతీయ సేవా సంఘం అధ్యక్షులు భావేష్ పాఠక్,ఉపాధ్యక్షుడు పంచానంద్ సా అన్నారు. విజయవాడ భవాని ఘాట్ లో ఉత్తరభారతీయ సేవా సమితి ఆధ్వర్యంలో బీహారీలు,ఢిల్లీ,ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాలకు సంబంధించిన సుమారు 500వందల మంది భక్తులకు పైగా హాజరై భక్తి శ్రద్ధలతో ప్రత్యేక స్నానాలు ఆచరించి,కృష్ణమ్మ వడిలో ఛఠ్ పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరభారతీయ సేవా సమితి అధ్యక్షుడు భావేష్ పాఠక్ మాట్లాడుతూ దీపావళి తరువాత సూర్యభగవానుడికి ఛఠ్ పూజ చేయడం అనావాయితి అని,పూజలు చేసేందుకు ఉపావాసదీక్షలతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు,మొదటి రోజు ,రెండవ రోజు,చివరి రోజు అత్యంత కఠిన ఉపవాసదీక్షలు చేసి భక్తులు తమ భక్తిని చాటుకుంటారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఉదయ్ సా,సచ్చిన్ నివేష్ కుమార్,రాంబందన్ నిషాద్,రవిశంకర్ పండిట్,మనిష్ కుమార్,రాహుల్ కుమార్,మనిష్ కుమార్,పియూష్ రాజ్,కన్నయ్యకుమార్,గిరిజేష్ కుమార్,రేఖదేవి,మున్నిదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత రాయితీలతో న్యూరాలజీ వైద్యసేవలు

విశాలాంధ్ర- విజయవాడ ఎడ్యుకేషన్ : వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ 2016లో అక్టోబర్ 29వ తేదీని ప్రజల్లో స్ట్రోక్ పట్ల అవగాహన కలిగిం చేందుకు ప్రపంచ స్ట్రోక్ దినోత్సవంగా జరుపుకో వాలని పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా స్ట్రోక్ కారణాలు, ప్రభావాలు, నివారణ మరియు సమయానికి చికిత్స గురించి ప్రజలకు అవగాహన కల్పించేం దుకు కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయ న్నారు. ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు మాట్లాడుతూ "స్ట్రోక్ అనేది అకస్మాత్తుగా జరిగే అత్యవసర వైద్య పరిస్థితి, ప్రతి నిమిషం విలువైనదన్నారు. సమయానికి సరైన ఆసుపత్రికి చేరితే మెదడులో మరణించే కణాలను రక్షించవచ్చన్నారు. ప్రజల్లో అవగాహన పెరిగి, గోల్డెన్ అవర్లో చికిత్స అందించగలిగితే చాలా మంది రోగులు సాధారణ జీవితం తిరిగి పొందుతారని తెలియచేసారు.స్ట్రోక్ డే అవగాహన కార్యక్రమాలలో భాగంగా కోదూరు మరియు గుడివాడలో వాక్‌థాన్, బేసిక్ లైఫ్ సపోర్ట్ శిక్షణ, ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించగా ప్రజల నుండి విశేష స్పందన లభించిందని తెలియచేస్తూ అస్టర్ రమేష్ హాస్పిటల్స్ 'రామ్ కస్తూరి స్ట్రోక్ సెంటర్' పేరుతో ప్రత్యేకమైన స్ట్రోక్ సెంటర్ ను 2011లో ప్రారంభించి, ఇప్పటివరకు 5 వేలకు పైగా రోగుల ప్రాణాలను కాపాడిందని డా. లక్ష్మీ అనూష, డా. హరిణి, డా. ప్రశాంత్, డా. రాజేష్ లతో కూడిన నలుగురు పూర్తి కాలపు న్యూరాలజిస్టులు, న్యూరో సర్జన్ డా. వృద్ధి, డీ.ఎం ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డా. మహేష్ తో కూడిన వైద్య బృందం తో పాటు 256 స్లైస్ సీటీ స్కానర్, 1.5 టెస్లా ఎంఆర్ఐ, ట్రాన్స్ క్రేనియల్ డాప్లర్, ఈఈజీ, ఈఎన్ఎంజీ, నాడీ కండక్షన్ స్టడీ, కెరోటిడ్ డాప్లర్ వంటి ఆధునిక పరికరాలతో స్ట్రోక్ ప్రోటోకాల్స్ కు అనుగుణంగా 24%*7 గోల్డెన్ అవర్లోనే థ్రాంబోలిసిస్ మరియు మెకానికల్ థ్రాంబెక్టమీ వంటి ఆధునిక చికిత్సలు అందించడం ద్వారా స్ట్రోక్ టీమ్ సేవలందిస్తుందని తెలియచేసారు.సంస్థాగత సామాజిక బాధ్యతగా (స్ట్రోక్ పేషెంట్లకు సత్వర వైద్య చికిత్సను అందించటానికి ఒక సంవత్సరం పాటు 50వేల మంది రోగులకు అస్టర్ రమేష్ హాస్పిటల్స్ అన్ని శాఖలలో మరియు 26 అవుట్ రీచ్ సెంటర్ల నందు ప్రతిరోజు మొదట రిజిస్టర్ చేసుకున్న 5గురు పేషెంట్లకు ఉచిత కన్సల్టేషన్ మరియు రాయితీలతో వైద్యపరీక్షల నిర్వహిస్తా మని "కాల్ రమేష్ యాప్" మరియు "కాల్ సెంటర్" 0866-2463463 నందు సంప్రది ంచి.. అపాయింట్మెంట్ తీసుకోవాల్సిందిగా తెలియచేసారు.

క్యాన్సర్ నివారణకు సరైన నోటి ఆరోగ్యం

విశాలాంధ్ర -విజయవాడ : నోటి ఆరోగ్యం అంటే దంతాలు, చిగుళ్ళు మాత్రమే కాదని మంచి నోటి ఆరోగ్యం కేవలం శుభ్రమైన దంతాలను కలిగి ఉండటమేనని పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్ డాక్టర్ సోనియా దత్తా తెలిపారు. ఆప్టిమల్ నోటి ఆరోగ్యం దైహిక ఆరోగ్యానికి మద్దతు ఇస్తుందని గుండె జబ్బులు, మధుమేహం , కొన్ని క్యాన్సర్ల వంటి పరిస్థితుల ప్రమాదాలను తగ్గిస్తుంద న్నారు. తక్కువ రోగనిరోధక శక్తి ఉన్నవారికి, నోటి పరిశుభ్రతను నిర్వహించడం కేవలం సౌకర్యం గురించి కాదని. ఇది జీవిత నాణ్యతను నేరుగా ప్రభావితం చేస్తుందన్నారు .డాబర్ రెడ్ పేస్ట్ వంటి ఆయుర్వేద పేస్ట్‌తో రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం, ఫ్లాసింగ్ మరియు యాంటీ బాక్టీరియల్ మౌత్‌వాష్ ఉపయోగించడం వంటి సాధారణ అలవాట్లు బ్యాక్టీరియా భారాన్ని తగ్గించడం నోటి పర్యావరణ వ్యవస్థను సమతుల్యంగా ఉంచడం ద్వారా ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గిస్తాయని తెలిపారు. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పరిశోధకుల ప్రకారం, నోటి పరిశుభ్రతను ప్రామాణిక ఆంకాలజీ సంరక్షణలో విలీనం చేయాలని సౌకర్యం కోసం మాత్రమే కాదు, మనుగడ ఫలితాలను మెరుగుపరచడన్నారు. క్రమం తప్పకుండా దంత తనిఖీలు చాలా ముఖ్యమైనవి ఆరోగ్యకరమైన దంతాలను నిర్వహించడానికి మాత్రమే కాకుండా నోటి క్యాన్సర్ యొక్క ముందస్తు హెచ్చరిక సంకేతాలను గుర్తించడానికి కూడా. దంతవైద్యులు అనుమానాస్పద గాయాలు, నిరంతర పూతల లేదా కణజాల ఆకృతిలో మార్పులను గుర్తించగలరని అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసంప్రజాదర్బార్

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలిసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు

ఈదురు గాలులకు గేదె దూడ మృత్యువాత

విశాలాంధ్ర-దుర్గి : మొంథా తుఫాను ప్రభావంతో రెండు రోజులుగా బలంగా వీచిన ఈదురు గాలులకు 8 నెలల గేదె దూడ మృత్యువాత పడింది. దుర్గి గ్రామానికి చెందిన బొబ్బె చిన సైదులు విశాలాంధ్ర ప్రతినిధితో గురువారం మాట్లాడుతూ తుఫాను దృష్ట్యా తమ పశువులను షెడ్లో కట్టేసానని, మంగళ, బుధవారం వీచిన ఈదురు గాలులకు తట్టుకోలేక దూడ గజగజ వణుకుతుండగా శతవిధాలుగా సేవలందించిన కొలుకోలేద న్నారు. బుధవారం దూడ చనిపోయిందని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

నాడు బకాయిలు పెట్టి.. నేడు బుకాయింపులా? : మాజీమంత్రి ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) అందించడంలో ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తోందని, దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని విధంగా చంద్రబాబు ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి రూ. 10కోట్లకుపైగా సాయం అర్హులకు అందించారని ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గంలో ప్రతివారం 30 నుంచి 40 మందికి సీ.ఎం.ఆర్.ఎఫ్ సాయం అందిస్తున్నట్టు ఆయన చెప్పారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో 29 మంది లబ్ధిదారులకు రూ.రూ.23.82 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందించిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు పెట్టడంతో పాటు.. సీ.ఎం.ఆర్.ఎఫ్ సాయాన్ని అరకొరగా, కేవలం మొక్కుబడిగానే పేదలకు అందించిందన్న ప్రత్తిపాటి.. నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఆరోగ్య శాఖ మంత్రి అవినీతికి ప్రాధాన్యమివ్వడంతో వైద్యారోగ్యశాఖ అనారోగ్యశాఖగా మారిందని ప్రత్తిపాటి తెలిపారు. చివరకు అపాయింట్ మెంట్లకు కూడా డబ్బులు తీసుకున్న అవినీతిపరులు సిగ్గులేకుండా నేడు కూటమిప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే ప్రజలు ఛీకొడుతున్నారన్నారు.

కౌశలం సర్వే పూర్తి చేయాలి

విశాలాంధ్ర-దుర్గి : కౌశలం(వర్క ఫ్రమ్ హోం) సర్వే సచివాలయ ఉద్యోగులు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ పి.సుగుణ ఆదేశించారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో కౌశలం 1857 లక్ష్యం కాగా వాటిలో 914 పూర్తి చేయగా 943 పేర్లు సర్వే చేయాల్సి ఉన్నాయన్నారు. సచివాలయ ఉద్యోగులు జాబితాలో ఉన్న పేర్లు ప్రకారం వారి ఇంటికి వెళ్ళి గ్రామంలో లేనివారిని, మరణించిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించి, ఉత్సాహంగా ఉన్న వారి పేర్లు ఆన్‌లైన్ చేస్తారని ఆమె తెలిపారు. సర్వే జాబితాను ఉన్నతాధికారులకు పంపించగా ఆయా సచివాలయాలలో వెబ్ కెమెరాల నడుమ పరీక్ష నిర్వహించి సర్టిఫికేట్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణం ఒక్కటే ఆంధ్రుల భవిష్యత్ కు మార్గం- మేడా శ్రీనివాస్

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణం ఒక్కటే ఆంధ్రుల భవిష్యత్తు కు మార్గమని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు విభజన అనంతరం ఏ విధమైన అభివృద్ధి చెందకపోయినా నష్టమే ఎక్కువగా జరిగిందన్నారు. జరిగుతున్న నష్టం వెల కట్టలేనిదని ఆంధ్రప్రదేశ్ వాదులు భావించాలని, ప్రస్తుతం చంద్రబాబు కూటమికి, జగన్ కు గల సమస్యల కారణాల రీత్యా మోదీ సర్కార్ ను ప్రశ్నించలేని బలహీన స్థితిలో వారు ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ కు వారు ఏమి సాధించలేరనేది అర్థమై పోయిందన్నారు. రామాయపట్నం మేజర్ పోర్ట్ సాధన..కడప ఉక్కు ఫ్యాక్టరి సాధన.. 12వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు కేజి బేసిన్ నుండి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి 50 శాతం ఆర్థిక వాటా సాధన..యువతపై అక్రమ కేసులు లేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణం..మరిన్ని ఆంధ్రప్రదేశ్ ప్రధాన సమస్యల కోసం ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, కార్మికులు, వ్యాపార, పారిశ్రామిక వేత్తలు, ఉద్యమ సంస్థలు, ఉద్యమ రాజకీయ పార్టీలు ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతి కోసం ఏకమవుదామని, ఆ నాటి జై ఆంధ్ర ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఆంధ్రుడిలోను తట్టి లేపుదామని పిలుపునిచ్చారు.

తుపాను నష్టపరిహారం నివేదికలు సిద్ధం చేయండి: కలెక్టర్ కృతిక శుక్లా

విశాలాంధ్ర బ్యూరో-పల్నాడు జిల్లా : మొంథా తుఫాను నష్టపరిహారం నివేదికలు త్వరితగతిన సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా తుఫాను నష్ట గణన ప్రక్రియ అంశంపై జిల్లాలోని అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను బాధితులకు నష్టపరిహారం అందించడంలో అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి సంబంధిత రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పరిశీలన జరిపి వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నివేదికలు సిద్ధం చేసినచో ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి నిధులు మంజూరు చేయడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖ, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ, వ్యవసాయ, ఉద్యానవని శాఖ అధికారులు సమగ్ర రిపోర్ట్ అందజేయాలని ఆదేశించారు. జిల్లా నిధుల నుంచి కూడా మొంథా తుఫాను బాధితులకు నష్టపరిహారం అందజేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. తుఫాన్ వలన నష్టపోయిన గృహాలు తప్పులు లేకుండా నివేదికలు అందజేయాలని, ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో ఎన్ని కల్వర్టులు దెబ్బతిన్నాయి నివేదికలు సిద్ధం చేయాలని, ఇరిగేషన్ ఆధ్వర్యంలో ఎన్ని చెరువులు, మరమత్తు పనులు చేపట్టాలో ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఎన్ని రోడ్లు మరమత్తు పనులు చేపట్టాలో, విద్యుత్ శాఖ వలన ఎంత మేర నష్టం జరిగిందో, పశుసంవర్ధక, పంటలు ఎంత నష్టం జరిగిందో, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏ ఏ మండలాలలో ఎంత నష్టం జరిగిందో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్ఓ ఏకా మురళి, పల్నాడు జిల్లా, గుంటూరు జిల్లాల రిజిస్ట్రార్లు రాంకుమార్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మొంథా తుఫాన్ కారణంగా మండలంలో దెబ్బతిన్న వరి, ప్రత్తి, వివిధ రకాల పంటలకు సంబంధించి రైతులు నష్టపో కుండా తగిన జాగ్రత్తలు, సూచనలు పాటించాల్సిన అవసరం

ఎంతైనా ఉందని మండల వ్యవసాయ అధికారి జె.వాసంతి అన్నారు. తుఫాన్ బీభత్సవ కారణంగా ఫిరంగిపురం, మేరీకపూడి, సుదురుపాడు గ్రామాల్లో రైతుల పంట పొలాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎరువులు మోతాదులో వాడే పద్ధతుల గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. యూరియా, పొటాషియం నైట్రేట్, మెగ్నీషియం సల్ఫేట్ వంటి ఎరువులను ఎంత మోతాదులో కలిపి పంట పొలాల్లో పిచికారి చేసి వాడే విధానాలను గురించి తెలియజేశారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు పొలాల్లో నిలిచిన నీటిని బయటికి మళ్ళించి పొలంలో తేమ లేకుండా ఆరబెట్టిన అనంతరం ఎరువుల వాడే విధానం పాటించాలని తెలియజేశారు. వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ సుభాని, గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్, నాగేశ్వరరావు వెంట ఉన్నారు.

తుపాను బాధితులకు ప్రభుత్వ సాయం పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మొంథా తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున నిత్యావసర సరుకులను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం

పంపిణీ చేశారు. స్థానిక ఏటీ అగ్రహారం ప్రాంతంలోని రేషన్ షాపు వద్ద బాధితులకు ప్రభుత్వం తరపున బియ్యం, పప్పు, నూనె, కూరగాయలు, పంచదార, ఉల్లిపాయలు వంటి నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 325 మంది తుఫాన్ బాధితులు గత రెండు రోజులుగా రిహాబిలిటేషన్ సెంటర్లలో ఆశ్రయం పొందారన్నారు. బాధితులందరికీ ప్రభుత్వం తరపున నిత్యావసర సరుకులు అందజేస్తున్నామన్నారు. అధికారులు, స్థానిక డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు అందరం కలిసి బాధిత కుటుంబాలందరికీ సరుకులు అందేలా చూస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. తుఫాన్ అనంతరం అనేక ప్రాంతాల్లో డ్రైనేజ్, సిల్టేషన్, శానిటేషన్ సమస్యలు, చెట్లు పడిపోవడం, విద్యుత్ తీగలు తెగిపోవడం వంటి అంశాలను రెండు మూడు రోజుల్లోనే అధికారులు సమర్థవంతంగా పరిష్కరించారు. ఇకపై ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని ప్రాంతాల్లో శుభ్రత, విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు కొనసాగుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

తుపాను నష్ట నివేదికలు అందజేయాలి : సిసోడియా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మొంథా తుఫాన్ వలన జరిగిన నష్టాన్ని ఎన్యూమరేషన్ చేసి తక్షణం నివేదిక అందజేయాలని సంబంధిత అధికారులను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మొంథా జిల్లా, ప్రాంతీయ ప్రత్యేక అధికారి ఆర్.పి.సిసోడియా ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వీడియో సమావేశ మందిరంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, నగర పాలక కమిషనర్ పులి శ్రీనివాసులు, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి జిల్లా అధికారులతో మొంథా తుఫాన్ వలన కలిగిన నష్టం పై సమీక్షించారు. జిల్లాలో తుఫాన్ వలన ఆస్తి, పంట నష్టం, పశు నష్టం, గృహాల నష్టం పై జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 22 వేల హెక్టార్లలో పంట నష్టం అంచనాలపై శాస్త్రవేత్తల బృందంతో

వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలనలో ఉన్నారని వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. జిల్లా పంచాయితీ అధికారి బి.వి. నాగసాయి కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అన్నీ గ్రామాలలో శానిటేషన్ చేస్తున్నామని, సూపర్ క్లోరినేషన్ చేస్తున్నామని తెలిపారు. పశు సంవర్ధక శాఖ అధికారి మాట్లాడుతూ 18 మండలాలో తుఫాన్ పై విస్తృతంగా అవగాహన కల్పించడం పై పశు నష్టం ఎక్కువగా లేదని కొన్ని పశువులు చనిపోయిన వాటిని గురించి అధికారులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఆర్.డబ్ల్యుఎస్ అధికారి మాట్లాడుతూ తుఫాన్ వలన డామేజ్ ఏమి లేదని ఎప్పటికప్పుడు నీటి నమూనాలు సేకరించి పరిక్షించడం జరుగుతుందని అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగలేదని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ వర్షాల వలన కెనాల్స్ ఓవర్ ఫ్లో అయ్యాయని కెనాల్స్ కు, టాంకులకు ప్రమాదం లేదని కృష్ణ వెస్టన్ డెల్టాలో కొన్ని డ్రైన్స్ డామేజ్ అయ్యాయని వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె ఖజావలి, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ వి.జ్యోతి బసు, పశు సంవర్ధక శాఖ అధికారి సత్యనారాయణ, డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా.విజయలక్ష్మి, ఏ.పి.ఎం.ఐ.పి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎల్.వజ్రశ్రీ, హౌసింగ్ పి.డి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఇ కె.కళ్యాణ్ చక్రవర్తి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వి. చెన్నయ్యపాల్గొన్నారు.

మధుమేహం నిరోధం అందరి బాధ్యత

కరపత్రం ఆవిష్కరణ సభలో డాక్టర్ రమణ యశస్వీ

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : దేశంలో వేగంగా వ్యాప్తి చెందుతున్న మధు మేహం

నిరోధంలో ప్రజ లందరూ భాగస్వాములు కావాలని గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జిజిహెచ్) సూపరిండెంటెంట్ డాక్టర్ రమణ యశస్వీ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓ సమావేశ మందిరంలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నవంబర్ నెల మధుమేహం నిరోధక మాసం సందర్భంగా ప్రచురించిన 'మధుమేహం-కారణాలు-లక్షణాలు-నిర్ధారణ పరీక్షలు-చికిత్స విధానాలు-నిరోధక మార్గాలు తదితర అంశాలపై స్పెషలిస్టుల ఉచిత వైద్య శిబిరాలు, శాస్త్రీయ అవగాహన సభల సమాచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ రమణ యశస్వీ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ వయస్సుతో నిమిత్తం లేకుండా మధుమేహంపై దృష్టి సారించాల్సిన అవసరం వచ్చిందన్నారు. ప్రపంచంలో భారతదేశం, దేశంలోని రెండు తెలుగు రాష్ట్రాలు మధుమేహ బాధితుల రాజధానిగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మధుమేహం ఒక మల్టి సిస్టమిక్ డిసీస్ అని, నిర్లక్ష్యం చేస్తే శరీరంలోని అన్ని అవయవాలపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే అసలు మధుమేహం బారిన పడకుండా శాస్త్రీయ అవగాహనతో ఆహారం, వ్యాయామం వంటి కొద్దిపాటి ముందు జాగ్రత్తలు తీసుకొని మధుమేహం బారిన పడకుండా కాపాడుకోవాలన్నారు. అన్ని రకాల పరీక్షలు, సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఎన్నారై వైద్యులు డాక్టర్ రాజా మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుకే ఎస్ హెచ్‌ఓ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులు అందించడం హర్షణీయమన్నారు. ఎస్.హెచ్.ఓ. అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు అత్యంత తక్కువ ఖర్చుకే కంప్లీట్ హెల్త్ చెకప్-డయాబెటిక్ ప్రొఫైల్ పరీక్షలు అందిస్తున్నామన్నారు. ఈ ప్రొఫైల్లో విటమిన్-డి , విటమిన్- బి12 , ఐరన్, కిడ్నీ, లివర్, లిపిడ్, థైరాయిడ్, హెచ్.బిఎ1సి వంటి ప్రధాన పరీక్షలతో పాటు మొత్తం 86 పరీక్షలు ఉంటాయన్నారు. జిల్లాలో మధుమేహం నిరోధమే లక్ష్యంగా శాస్త్రీయ అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహించదలచిన వారు బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. కరపత్ర ఆవిష్కరణలో టి. ధనుంజయ రెడ్డి, ఎస్‌హెచ్‌ఓ. మేనేజర్ పి.నిర్మల రాణి, జివిఎస్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల పరిరక్షణకు ప్రత్యేక చట్టం చేయాలి

ఐక్య వ్యవస్థాపకులు డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: క్రైస్తవులు, పాస్టర్లు, చర్చీల పరిరక్షణకై ప్రత్యేక చట్టం చేయా

లని, క్రైస్తవ సమాధి తోటలకు భూమిని మంజూరు చేయాలని, పాస్టర్ల గౌరవ వేతనాన్ని 25 వేలకు పెంపు తదితర 16 డిమాండ్లను పరిష్కరించాలని ఐక్య వ్యవస్థాపకులు డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు, పలువురు పాస్టర్లు, క్రైస్తు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక నగరం పాలెం మూడు బొమ్మలు సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పాస్టర్లు, క్రైస్తవుల విశ్వాసులు ర్యాలీ నిర్వహించారు. తమ 16 డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద పాస్టర్లు, క్రైస్తవ విశ్వాసులు వినూత్న రీతిలో మోకాళ్లపై ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి డాక్టర్ రాజసుందర్ బాబు మాట్లాడుతూ చర్చిలలో శాంతి, సమాధానాలు గురించే బోధించడం జరుగుతుందని, అలాగే పాస్టర్లు కూడా శాంతి బోధనలు చేస్తారు గాని ఇటువంటి హింసాత్మక బోధనలు చేయరని, అటువంటి వారిపై నిరంతరం దాడులు చేయటం సరైనది కాదని చట్ట విరుద్ధమని అన్నారు. క్రైస్తవ మిషనరీలు చేసిన సేవ వల్ల భారతదేశంలో పలు సామాజిక, ఆర్థిక సాంస్కృతిక మార్పులు సంభవించాయని ఆయన గుర్తు చేశారు. అనంతరం రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగిన సభలో అమరావతి, వట్టిచెరుకూరు, గుంటూరు రూరల్, ఫిరంగిపురం, క్రోసూరు, కాకుమాను తదితర మండలాల అధ్యక్షులు పాల్గొని తమకు రక్షణ కోసం క్రైస్తవ అత్యాచార నిరోధక చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సభకు పాస్టర్ జి సుధీర్ కుమార్ సత్తెనపల్లి షాలోమ్ చర్చి వారు అధ్యక్షత వహించారు. వట్టిచెరుకూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు డి సుందర్ సింగ్ సభా పరిచయం చేశారు. లూథరన్ చర్చి పాస్టర్లు రెవరెండ్ శామ్యూల్ కోటేశ్వరరావు, బిషప్ రెవరెండ్ వర బాబు, వీరారెడ్డి, షేక్ మదర్, పాస్టర్ దయరత్నం ప్రముఖ క్రైస్తవ నాయకులు లింగం గుంట్ల సాల్మన్ రాజు, ఆల్ ఇండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గద్దం సురేష్, ఇద్నా సంఘం అధ్యక్షులు బేతపూడి భారతి తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలిసి 16 డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపవలసినదిగా వినతిపత్రం సమర్పించారు. కొత్తూరు వద్ద లేక లింగాయపాలెం వద్ద క్రైస్తవులకు స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్‌కు రాజుసుందరబాబు విజ్ఞప్తి చేయగా, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని జేసీ హామీనిచ్చారు. ఏఐసివైఏ గుంటూరు నగర కార్యదర్శి పాకనటి ఆంటోనీ కార్యక్రమం మొత్తాన్ని పర్యవేక్షించారు.

ఆయుధాల ప్రదర్శనను సందర్శించిన జైన్ హై స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక గుంటూరు పోలీస్ కళ్యాణ మండపంలో ఆయుధాల ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనను జిల్లా పోలీస్ అధికారి వకుల్ జిందాల్ ప్రారంభించారు. పోలీస్ శాఖ తమ సిబ్బందికి అందుబాటులో ఉన్న ఆధునిక తుపాకులు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, కమ్యూనికేషన్ పరికరాలు, బాంబ్ డిటెక్షన్ పరికరాలు, సెక్యూరిటీ సామగ్రి వంటి వివిధ రకాల ఆయుధాలను ఈ ప్రదర్శనలో ప్రదర్శించింది. ఈ కార్యక్రమంలో మొదటగా పోలీస్ శాఖ ఆహ్వానం మేరకు గుంటూరు నగరంలోని ప్రముఖ విద్యా సంస్థ జైన్

హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో వచ్చిన విద్యార్థులు పోలీస్ శాఖ ప్రదర్శనను ఆసక్తిగా వీక్షించారు. పోలీస్ అధికారులు ఆయుధాల ఉపయోగ విధానాలు, వాటి ప్రాముఖ్యత, దేశ భద్రతలో పోలీస్ శాఖ పాత్ర, ప్రజా రక్షణ కోసం అధికారులు ఎదుర్కొనే సవాళ్ల వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్ర వివరణ ఇచ్చారు. విద్యార్థులు తమ ప్రశ్నలను అడిగి, పోలీస్ సిబ్బందితో ప్రత్యక్షంగా సంభాషించడం ద్వారా ఆసక్తికరమైన అనుభవాన్ని పొందారు. ఈ సందర్భంగా జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను మాట్లాడుతూ, పోలీస్ శాఖ సమాజ భద్రతకు అంకితభావంతో పనిచేస్తుందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ప్రజా సేవాభావం పెంపొందుతాయని తెలిపారు. పోలీస్ శాఖ ఆహ్వానానికి ధన్యవాదాలు తెలుపుతూ, విద్యార్థులు సమాజ సేవలో పోలీసుల కృషిని సమీపంగా చూడగలిగిన ఈ అవకాశాన్ని విలువైనదిగా అభివర్ణించారు.